జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ శుక్రవారం 1 మే 2026 సంపుటి : 01 సంచిక :97 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏఐ భస్మాసురుడు లాంటిది



- తప్పుడు చేతుల్లోకి వెళ్తే అంతే సంగతి!
- ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ప్రసంగించిన రాజ్‌నాథ్
- డీప్ ఫేక్‌లు, సైబర్ యుద్ధం, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలు రక్షణ రంగంలో కొత్త సవాళ్లను విసిరాయని వెల్లడి

## ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద హైటెక్ భద్రత

- క్యూఆర్ కోడ్ ఉంటేనే లోపలికి ఎంట్రీ: ఈసీ
- కౌంటింగ్ కేంద్రాల వద్ద క్యూ ఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు వ్యవస్థ
- కేంద్రాల వద్ద భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు




## 226 సీట్లతో గెలుపు మాదే

- బీజేపీ అనుకూల ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఫేక్
- బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 226కుపైగా సీట్లు గెలుస్తాం
- టీఎంసీ కార్యకర్తలను నిరుత్సాహపర్చేందుకే బీజేపీ ప్లాన్
- బీజేపీ చెప్పిన ప్రకారం ఎగ్జిట్ పోల్స్ అంచనాలను టీవీ ఛానళ్లలో ప్రసారం చేశారు






## పదో తరగతి ఫలితాలు విడుదల

- బాలికలదే పైచేయి
- పైచేయి సాధించిన బాలికలు
- బాలికల ఉత్తీర్ణత శాతం 87.90
- బాలురు ఉత్తీర్ణత 82.68
- 2161 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత
- ప్రథమ స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం

**అమరావతి**

ఏపీలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలను విద్యాశాఖ మంత్రి లోకేశ్ విడుదల చేశారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం 85.25గా నమోదైటంది. పదో తరగతి ఫలితాల్లో గతేడాది 81.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఈ ఏడాది ఉత్తీర్ణత మరింత మెరుగైంది. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 87.90గా ఉండగా, బాలురు ఉత్తీర్ణత శాతం 82.68గా నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 - మిగతా3లో

# రూ.1208.41 కోట్లతో క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్ల నిర్మాణం

- మంత్రివర్గ కీలక నిర్ణయాలివే
- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- ఉద్యోగ, మౌలిక వసతులు వంటి అంశాలపై కీలక నిర్ణయాలు
- దాదాపు 41 అజెండా అంశాలకు ఆమోదం



**అమరావతి**

ఉద్యోగ, మౌలిక వసతులు, వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల వంటి అంశాలపై రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం దాదాపు 41 అజెండా అంశాలకు ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. మున్సిపాలిటీలకు చెందిన ఆస్తుల లీజ్ రెన్యూవల్, అద్దె నిర్ణయ విధానాల సవరణలకు అలానే అమరావతిలో పలు కీలక నిర్మాణాలకు సంబంధించి క్యాబినేట్ పరిపాలనా అనుమతులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపిందన్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదించింది. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో మ్యూటేషన్ ఛార్జీలను ఒకే విధంగా అమలు చేసే చట్ట సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది. హైకోర్టు, జిల్లా న్యాయస్థానాల్లో చీఫ్ కోర్ట్ మేనేజర్, సీనియర్ కోర్ట్ మేనేజర్లు, కోర్ట్ మేనేజర్లతో కలిపి - మిగతా3లో



## వేడిగాలుల వేళ 'వడగళ్లు'

- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జోరు వానలు
- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన జోరు వర్షాలు
- అమరావతిలోని సచివాలయం పరిసరాల్లో కురిసిన వాన
- ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం

**అమరావతి**

ఎండలు, వడగాలులతో అల్లాడుతున్న వేళ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్నట్లుండి జోరువానలు కురిశాయి. గాలులతో కూడిన వర్షాలు కురవడంతో, కాసేపు వేడి దూరమైంది. అమరావతిలోని సచివాలయం పరిసరాల్లో సాయంత్రం భారీ వర్షం కురిసింది. - మిగతా3లో


## మిస్సైల్ ఫోర్స్ అభివృద్ధిపై భారత్ ఫోకస్

- ట్రయల్స్ దశకు లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిస్సైల్
- దేశ రక్షణ కోసం బహుళ అంచెల మిస్సైల్ ఫోర్స్
- అగ్ని - 6 క్షిపణి పరీక్షకు డీఆర్‌డీఓ సిద్ధం
- త్వరలో హైపర్ సోనిక్ గ్లైడ్ మిస్సైల్ పరీక్ష
- ప్రళయ్ మిస్సైల్ పరీక్షలు తుది దశకు



## మరోసారి చిక్కుల్లో విజయ్

- చర్యలు తీసుకోవాలని ఈసీ, పోలీసులకు బాలల కమిషన్ సిఫార్స్
- ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణలు



## ప్రతి జిల్లాలో 2 అరకు కాఫీ షాపులు

- మహిళలకు ఉపాధికి మెప్మా చర్యలు
- మెప్మా, నేటివ్ అరకు కాఫీ మధ్య అవగాహన ఒప్పందం
- మిషన్ డైరెక్టర్ వాకాటి కరుణ ఆధ్వర్యంలో ఎంవోయూ
- రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాల ఏర్పాటు



**అమరావతి**

రాష్ట్రంలో మహిళల సాధికారతకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, నేటివ్ అరకు కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్రవ్యాప్తంగా ఫ్రాంచైజ్ విధానంలో అరకు కాఫీ దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు. అలానే ప్రతి జిల్లాలో రెండేళ్లలో 2 అరకు కాఫీ షాపులు స్థాపించనున్నారు. - మిగతా3లో




## కర్ణాటకలో ప్రస్తుతానికి సీఎం మార్పు లేదు

- స్పష్టం చేసిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- నేను కర్ణాటక సీఎం కావాలని మీరు అనుకోవచ్చు
- కానీ నిర్ణయం సోనియా గాంధీదే
- తేల్చిచెప్పిన మల్లికార్జున ఖర్గే
- రాష్ట్రంలోని నాయకత్వ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని స్పష్టం

# ఏపీలో అందుబాటులోకి మరో నేషనల్ హైవే

- ఏపీ ప్రజలకు సూపర్ న్యూస్. మరో నేషనల్ హైవే అందుబాటులోకి వచ్చింది
- చిత్తూరు నుంచి చెన్నైకు కేవలం 2 గంటల్లోనే ఈ జాతీయ రహదారి గుండా చేరుకోవచ్చు
- ప్రస్తుతం 90 కిలోమీటర్ల పనులు పూర్తవ్వడంతో వాహనాలను అనుమతిస్తున్నారు
- త్వరలో పూర్తిస్థాయి నిర్మాణ పనులు పూర్త కానున్నాయి.



**అమరావతి**

ఏపీ ప్రజలకు భారీ గుడ్ న్యూస్. రాష్ట్రంలో మరో కొత్త నేషనల్ హైవే అందుబాటులోకి రానుంది. చిత్తూరు-తచ్చూరు మధ్య నిర్మించిన ఆరు లైన్ల గ్రీన్ ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్ జాతీయ రహదారి(ఎన్‌హెచ్-716బి) ప్రారంభమైంది. ఈ హైవేలో వాహనాలను అధికారులు అనుమతిస్తున్నారు. ఏపీలోని చిత్తూరు నుంచి చెన్నైలోని కామరాజార్ పోర్ట్, కట్టుపల్లి పోర్టులకు కనెక్టివిటీ కల్పిస్తూ దీనిని నిర్మించారు. మొత్తం 116.5 కిలోమీటర్ల మేర ఈ హైవే ఉండనుండగా.. ప్రస్తుతానికి 92 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. దీంతో వాహనాలను గత కొద్ది రోజుల నుంచి అనుమతిస్తున్నారు. ఏపీలో 75 - మిగతా3లో

# ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద హైటెక్ భద్రత

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించడానికి మూడు అంచెల భద్రతా ఏర్పాట్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. ఇందుకోసం క్యూ ఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఈ కొత్త వ్యవస్థను అమలు చేయనున్నట్లు ఈసీ పేర్కొంది. అదేవిధంగా, భవిష్యత్తులో జరిగే అన్ని లోక్ సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఈ విధానాన్ని ప్రవేశపెడతామని తెలిపింది. అయితే, కౌంటింగ్ కేంద్రాల్లో గుర్తింపును ధ్రువీకరిచడం కోసం మూడు అంచెల భద్రతా విషయంపై ఈసీ వివరణ ఇచ్చింది. మొదటి, రెండు భద్రతా చెక్ పాయింట్ల వద్ద రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులను మాన్యువల్‌గా తనిఖీ చేస్తారని తెలిపింది. అలాగే, కౌంటింగ్ హాల్ సమీపంలో లోపలి భద్రతా వలయం వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసిన తర్వాతే లోపలికి అనుమతి ఉంటుందని పేర్కొంది. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించడానికి ఈసీ అనుమతి పొందిన వ్యక్తుల కు సైతం ఈ నూతన మార్గదర్శకాలు వర్తిస్తాయని ఈసీ స్పష్టం చేసింది. వీరిలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది, ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులు ఉన్నారు.

**మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

అలాగే, మీడియా ప్రవేశ ఏర్పాట్లు యథాతథంగా




కొనసాగుతాయని ఈసీ తెలిపింది. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం ఈసీ జారీ చేసిన అధికార పత్రాల ఆధారంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులకు ప్రవేశం కల్పిస్తామని కమిషన్ పేర్కొంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద మీడియా కవరేజీని? సులభతరం చేయడానికి ప్రత్యేక మీడియా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ నూతన విధానాన్ని అమలు చేయడానికి అవసరమైన అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఈసీ ఆదేశించింది. ఇందుకోసం చెక్‌పాయింట్ల వద్ద శిక్షణ పొందిన సిబ్బందిని మోహరించాలని సూచించింది. అలాగే, లెక్కింపు ప్రక్రియలో అత్యున్నత స్థాయి పారదర్శకత, భద్రత సామర్థ్యాన్ని పాటించేందుకు ఈ సూచనలను కచ్చితంగా పాటించాలని తెలిపింది. ఈ క్రమంలో, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయక రిటర్నింగ్ అధికారులందరికి ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ పూర్తైంది. వీటికి సంబంధించి మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ క్రమంలో ఈసీ అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. బంగాల్?లో జరిగిన మొదటి దశ ఎన్నికల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించలేదన్న ఆరోపణలపై ఈసీ తనదైన రీతిలో స్పందించింది. డైమండ్ హార్బర్ ప్రాంతానికి చెందిన ఐదుగురు పోలీసు అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ పేర్కొంది. ఎన్నికల విధుల్లో పోలీసుల ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంది. కాగా, బంగాల్‌లో రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు అయినట్లు ఈసీ తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బంగాల్‌లో ఇదే అత్యధిక పోలింగ్ శాతమని పేర్కొంది. మొదటి దశలో 93.19 పోలింగ్ నమోదు కాగా, రెండో దశలో 91.66 శాతం పోలింగ్ నమోదైనట్లు ఈసీ వెల్లడించింది. గతంలో బంగాల్‌లో అత్యధిక పోలింగ్ 84.72 శాతంగా (2011 సాధారణ ఎన్నికలు) ఉండేదని ఈసీ పేర్కొంది.

# మరోసారి చిక్కుల్లో విజయ్

తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. విజయ్‌పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పోలీస్ శాఖతో పాటు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. పిల్లలను భావోద్వేగపరంగా ప్రేరేపించి, ౧ఎఖకి ఓటు వేసేలా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చేలా చేసి వారిని ఓట్లు సేకరించే సాధనంగా విజయ్ ఉపయోగించుకున్నారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణల నేపథ్యంలో కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. "ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ చట్టాల ప్రకారం పిల్లలను సహాయకులుగా లేదా సామాన్య ప్రజలను చేరుకోవడానికి ఒక మాధ్యమంగా ఉపయోగించడం నిషేధం. ఈ విషయంలో తమిళ వెట్రి కళగం నాయకుడు జోసెఫ్ విజయ్, ఆయన ప్రచార విభాగం తమ రాజకీయ పార్టీని సామాన్య ప్రజలకు చేరవేయడానికి పిల్లలను సహాయకులుగా, మాధ్యమంగా చాలా చాకచక్యంగా ఉపయోగించుకున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఏమాత్రం అనుమతించే వ్యూహం కాదు. ఈ క్రమంలోనే ఆయన బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లోని సెక్షన్లు 75, 83లను ఉల్లంఘించారు. అందువల్ల, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు విజయ్‌పై అధికారిక విచారణ జరపాలి.

**తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్**

మరోవైపు పిల్లలను రెచ్చగొట్టే విధంగా ఉన్న విజయ్ ప్రసంగాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు,



యూట్యూబ్‌లో ప్రచారం అవుతున్నాయని బాలల కమిషన్ గుర్తుచేసింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. "అయితే, పెద్దలు ఇలాంటి చట్టపరమైన ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. కానీ పిల్లలకు చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన ఉండే అవకాశం లేదు. అందువల్లే, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ విజయ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది." అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పేర్కొంది.

2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీవీకే పార్టీ జోరుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ౧ఎఖ అధినేత విజయ్, పిల్లలు తమ తల్లిదండ్రులను 'ఈల' గుర్తుకు ఓటు వేయమని చెప్పాలంటూ సూచించారు. ఈ ప్రసంగం తర్వాత విజయ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు తీవ్రమయ్యాయి. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లలను ప్రేరేపించడం చట్టవిరుద్ధమైన చర్య అని విమర్శలు వచ్చాయి.

**ఆలయాలను సందర్శిస్తున్న విజయ్**

ఇదిలా ఉండగా ఎన్నికల ముగిసిన తర్వాత సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ వరసగా దేవాలయ పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. షిర్డీ చేరుకున్న ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట టీవీకే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈనెల 23న ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విజయ్ ప్రార్థనలు చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి. విజయ్ రాకతో షిర్డీ ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. తమ అభిమాన నటుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు. అంతకుముందు తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో ఉన్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు విజయ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి ఆయుధమైన బల్లెం, శాలువాతో విజయ్‌ను సత్కరించారు. స్వామి నిజరూప దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. విజయ్‌ను చూసేందుకు ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.

# మిస్సైల్ ఫోర్స్ అభివృద్ధిపై భారత్ ఫోకస్

క్షిపణులు, స్టెల్త్ విమానాలు సమన్వయంతో పనిచేసే టూ పంచ్ వ్యూహాత్మక సామర్థ్యాన్ని పొందే దిశగా భారత్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘ శ్రేణులను కలిగిన బహుళ అంచెల సంప్రదాయ క్షిపణి దళాన్ని (మిస్సైల్ ఫోర్స్) అభివృద్ధి చేయడంపై ఫోకస్ పెట్టింది. ఇక ఇదే సమయంలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ కార్యక్రమాన్నీ వేగవంతం చేస్తోంది. మరోవైపు మనదేశ లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిస్సైల్ కార్యక్రమం సైతం ట్రయల్స్ దశకు సమీపించింది. సర్కారు అనుమతి లభించగానే అగ్ని–6 అడ్వాన్స్‌డ్ ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిస్సైల్‌ను ప్రయోగించేందుకు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) సమాయత్తమైంది. 2029 నాటికి రూ.50వేల కోట్లకుపైగా రక్షణ రంగ ఉత్పత్తులను ఎగుమతి చేయాలనే లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుంది. గురువారం దిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సు 2.0 వేదికగా ప్రభుత్వ వర్గాలు వెల్లడించిన వివరాలతో కథనమిది.

**బహుళ అంచెల మిస్సైల్ ఫోర్స్ ఏర్పాటు**

వ్యూహాత్మక ప్రతిస్పందన సామర్థ్యాల బలోపేతం కోసం బహుళ అంచెల మిస్సైల్ ఫోర్స్‌ను భారత్ ఏర్పాటు చేస్తోందని రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ ప్రకటించారు. పశ్చిమాసియా యుద్ధం, రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలలో క్షిపణుల వినియోగం అనేది వ్యూహాత్మక నిరోధకత స్థాయి నుంచి యుద్ధరంగ ఆవశ్యకత స్థాయికి మారిందని ఆయన గుర్తుచేశారు. అందుకే స్వల్ప, మధ్య, దీర్ఘశ్రేణులలో మిస్సైల్ ఫోర్స్‌ను సమాయత్తం చేసుకోవడంపై భారత్ ఫోకస్ పెట్టిందన్నారు. గురువారం దిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సు 2.0లో రాజేశ్ కుమార్ సింగ్ మాట్లాడారు.

**ఏదో ఒక దేశంపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించాలి**

రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఏదో ఒక దేశంపై అతిగా ఆధారపడటాన్ని భారత్ తగ్గించాలని రాజేశ్ కుమార్ సింగ్ సూచించారు. అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలు యుద్ధ విమానాల తయారీ కోసం ఏకకాలంలో రెండు వేర్వేరు కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయని, చైనాలోనైతే కొన్నిసార్లు ఆ రెండు ప్రాజెక్టులనూ ప్రభుత్వ కంపెనీలకే అప్పగిస్తున్నారని ఆయన తెలిపారు. భారత రక్షణ రంగం సైతం ఈవిధమైన వైవిధ్యం దిశగా ముందుకుసాగితే దీర్ఘకాలంలో వ్యూహాత్మక ప్రయోజనం లభిస్తుందన్నారు. అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ –ూవీజూ) కార్యక్రమంలో భాగంగా అధునాతన యుద్ధ విమానాల నమూనాల రూపకల్పన దశలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) భాగం కాకపోవడంపై రాజేశ్ కుమార్ స్పందించారు. ఏఎంసీఏ కార్యక్రమం తదుపరి దశలలో హెచ్ఏఎల్ పాల్గొనే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఏఎంసీఏ యుద్ధ విమానాల ఉత్పత్తి దశలో ఆ కంపెనీకి అవకాశం లభించొచ్చని తెలిపారు. వ్యూహాత్మక ప్రతిస్పందన, సప్లై చైన్ వ్యవస్థలలోని బలహీనతలను ఎదుర్కొనేందుకే రాఫెల్, ఏఎంసీఏ యుద్ధ విమానాల తయారీకి రెండు వేర్వేరు ఉత్పత్తి లైన్లను భారత్ నిర్వహిస్తోందన్నారు.

**రూ.50వేల కోట్ల రక్షణ ఉత్పత్తుల ఎగుమతే లక్ష్యం**

"2029 నాటికి రూ.50వేల కోట్లు విలువైన రక్షణ రంగ ఉత్పత్తులను ఎగుమతి చేయాలనే లక్ష్యాన్ని భారత్ పెట్టుకుంది. ఇది పెద్ద సమస్యేం కాదు. భారత్ అవలీలగా ఈ లక్ష్యాన్ని సాధిస్తుంది. 2025లోనూ రూ.38వేల కోట్లు విలువైన రక్షణ రంగ ఉత్పత్తులను ఎగుమతి చేశాం. 2024తో పోలిస్తే ఇది 61 శాతం ఎక్కువ. ఈ లెక్కన 2030 నాటికి లక్ష్యానికి (రూ.50వేల కోట్లు) మించిన రేంజులో రక్షణ ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేయగలదు. ఇప్పటికే ఈ విభాగంలో భారత్ గణనీయమైన, వేగవంతమైన వికాసాన్ని సాధించింది. ప్రస్తుతం చాలా దేశాల మధ్య సైనిక ఘర్షణలు జరుగుతున్నందున సంప్రదాయ ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఆర్టిల్లరీ షెల్స్ వంటి వాటికి డిమాండ్ పెరిగింది. గతేడాది భారత్ రక్షణ ఎగుమతులు పెరగడానికి ఇదే కారణం. భారత్ రక్షణ ఎగుమతుల్లో ఎక్కువ వాటా ప్రభుత్వరంగ కంపెనీలదే. 2024లో రక్షణ ఎగుమతుల్లో సింహభాగం వాటాను ప్రైవేటు రంగం సాధించింది. భారతదేశ ఆయుధాలను చాలావరకు ఆసియా, ఆఫ్రికా దేశాలు బలమైన నమ్మకంతో కొంటున్నాయి. ఈనేపథ్యంలో భారత రక్షణ రంగ కంపెనీలతో పాటు వాటి నుంచి ఆయుధాలను కొనే దేశాల కోసం లైన్ ఆఫ్ క్రెడిట్ (రుణ సహాయ) స్కీంను తేవడంపై కసరత్తు జరుగుతోంది. దీని ద్వారా ఆర్డర్లు ఇవ్వడం, తీసుకోవడం చేయొచ్చు" అని రాజేశ్ కుమార్ సింగ్ చెప్పారు.

**యూరోపియన్ల అభద్రత : భారత్‌కు అవకాశాలు**

"అమెరికా అండపై యూరోపియన్లు అభద్రతా భావంతో ఉన్నారు. దీంతో కొన్ని కూటములు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో చాలా ఐరోపా దేశాలు భారీ స్థాయి రక్షణ పారిశ్రామిక భాగస్వామ్యాల కోసం భారత్‌తో బిజినెస్ టు బిజినెస్ (బీ2బీ) చర్చలు జరుపుతున్నాయి. కొన్ని దేశాలు ఇటీవలె భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఐరోపా దేశాలు రక్షణ రంగ టెక్నాలజీనికి భారత్‌కు బదిలీ చేసి, ఇక్కడ రక్షణ ఉత్పత్తులను తయారు చేయించుకునేందుకు మొగ్గు చూపుతున్నాయి. ఎందుకంటే ఆ దేశాల దగ్గర చౌకైన మానవ వనరులు లేవు. ఇటీవలే ఇటలీ రక్షణ మంత్రి భారత్‌లో పర్యటించింది అందుకోసమే. నాటో కూటమిలో ఏర్పడిన విభేదాల వల్ల ఫ్రాన్స్ అణ్వస్త్ర కవచాన్ని వాడుకునే ప్రయత్నాల్లో జర్మనీ నిమగ్నమై ఉంది. ఈ పరిణామాలతో భారత రక్షణ రంగానికీ కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. సప్లై చైన్ భద్రత, విశ్వసనీయతలలో భారత్‌ను ఐరోపా దేశాలు నమ్ముతున్నాయి" అని రాజేశ్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.

**అగ్ని – 6 ఖండాంతర క్షిపణి పరీక్షకు రెడీ : డీఆర్‌డీఓ**

కేంద్రం నుంచి అనుమతి లభించగానే అగ్ని–6 అధునాతన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి పరీక్షకు తాము సిద్ధమని డీఆర్‌డీఓ ఛైర్మన్ సమీర్ వీ కామత్ వెల్లడించారు. లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిస్సైల్ (ూ=–ూాష్ట్రవీ)కు సంబంధించిన హైపర్ సోనిక్ గ్లైడ్ మిస్సైల్ కార్యక్రమం సైతం అడ్వాన్స్‌డ్ దశకు చేరిందని ఆయన తెలిపారు. త్వరలోనే దానితో ట్రయల్స్ జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిస్సైళ్లలో హైపర్ సోనిక్ గ్లైడ్, హైపర్ సోనిక్ క్రూజ్ అనే రెండు రకాల మిస్సైళ్ల తయారీపైనా భారత్ పనిచేస్తోందని సమీర్ వీ కామత్ తెలిపారు. అభివృద్ధిపరంగా చూస్తే, ప్రస్తుతానికి హైపర్ సోనిక్ గ్లైడ్ మిస్సైల్ వేరియంట్లే ముందంజలో ఉన్నాయన్నారు. త్వరలోనే ఈ వేరియంట్‌ను పరీక్షించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**హైపర్‌సోనిక్ గ్లైడ్ క్షిపణి రాడార్లకు దొరకదు**

హైపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిలో స్క్రామ్‌జెట్ ఇంజిన్

## ఏఐ భస్మాసురుడు లాంటిది

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐ వినియోగాన్ని పౌరాణిక రాక్షసుడైన 'భస్మాసురుడి'తో పోల్చారు. ఈ సాంకేతికత తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళితే అనేక రంగాలను ప్రభావితం చేయగలదని అభిప్రాయపడ్డారు. డీప్ ఫేక్‌లు, సైబర్ యుద్ధం, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలు రక్షణ రంగంలో కొత్త సవాళ్లను విసిరాయని అన్నారు. ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ప్రసంగించిన ఆయన ఈ మేరకు ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా దేశ భద్రతా వ్యవస్థను చాలా వివరంగా అర్థం చేసుకునే అవకాశం నాకు లభించింది. అందువల్ల, ఏఐకి సంబంధించిన ఆందోళనలను గమనించాను. ప్రస్తుత సమయంలో డీప్ ఫేక్‌లు, సైబర్ యుద్ధం, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. మనం ఈ సవాళ్లను దృష్టిలో ఉంచుకోవాలి. ఎందుకంటే భవిష్యత్తులో ఈ సవాళ్లు తగ్గకపోగా తిరిగి మరింతగా పెరుగుతాయి. ప్రతి సాంకేతికతకు రెండు కోణాలు ఉంటాయని కూడా మనం అర్థం చేసుకోవాలి. ఏఐ విషయానికి వస్తే, ఈ ద్వంద్వ వినియోగ సందిగ్ధత మరింత తీవ్రమవుతుంది. ఈ శక్తివంతమైన ఏఐ మోడల్? సాఫ్ట్‌వేర్‌లోని బలహీనతలను వెతికి వాటిని ఉపయోగించుకోగలదు. ఈ నమూనా బ్యాంకింగ్ వ్యవస్థలు, ఆసుపత్రులు, విద్యుత్ గ్రిడ్‌ను బలోపేతం చేయగలదు. అయితే, ఏఐ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళితే వీటన్నింటినీ నాశనం చేయగలదు. నేను దీనిని మన పౌరాణిక కథల్లోని భస్మాసురుడితో పోలుస్తాను. శివుడు అతడికి ఒక వరం ఇచ్చాడు. కానీ అదే వరం అతడికి శాపంగా మారింది." భారత సాయుధ దళాలతో ఏఐని అనుసంధానించడంపైనా రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్? స్పందించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థల కచ్చితత్వాన్ని పెంచడంలో దీని వినియోగించినట్లు గుర్తు చేశారు. రక్షణ రంగంలో ఏఐ వినియోగానికి ఉదాహరణగా సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థలను ఉదహరించారు. "మీరందరూ సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ గురించి విని ఉంటారు. కొందరికి దాని గురించి తెలిసి కూడా ఉండవచ్చు. ఇది ఒక భారీ, ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉత్తమ వినియోగానికి ఇదే ఒక గొప్ప ఉదాహరణ. ఏఐ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా సైన్స్‌లను ఉపయోగించి కొత్తగా వస్తున్న ఏఐ ఆధారిత సవాళ్లకు ప్రతిస్పందనగా మన సాయుధ దళాలు తమ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి ఒక రోడ్‌మ్యాప్‌ను కూడా అభివృద్ధి చేశాయి. ఇది భవిష్యత్తులో వారిని మరింత పోటీతత్వంగా మార్చడంలో ప్రభావవంతంగా పనిచేస్తోంది. ఇలా కొత్తగా వస్తున్న సాంకేతికతలతో మన దేశం మరింత సురక్షితంగా మారడమే కాకుండా, సాధికారతను సంపాదిస్తుంది. ఆపరేషన్ సిందూర్‌లో అన్ని రంగాల్లో ూ×ని సమర్థవంతంగా ఉపయోగించుకున్నాము. మా నిఘా వర్గాలను అత్యాధునిక బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థతో కలపడం వల్ల మా కచ్చితత్వం మెరుగుపడి, దాడి సామర్థ్యాలను తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు వీలయ్యింది." పదవీ విరమణ చేసిన అధికారులకు పింఛను ప్రక్రియను సులభతరం చేయడానికి కేంద్రం ఏఐ ఆధారిత చెక్ బోర్డును అభివృద్ధి చేసిందని రాజ్?నాథ్ సింగ్? చెప్పారు. "ఏఐపై నా అభిప్రాయం కేవలం యుద్ధానికే పరిమితం కాదు. ప్రస్తుతం మన పని సంస్కృతికి, సైనికుల సంక్షేమానికి, జీవన ప్రమాణాలను పెంచడానికి ఒక శక్తివంతమైన మాధ్యమంగా ఏఐ మారింది. మా పింఛనుదారులు, మాజీ సైనికుల కోసం మేము ఒక పోర్టల్‌ను కూడా అభివృద్ధి చేశాము. ఏఐ ఆధారిత చెక్ బోర్డు ద్వారా పింఛనుకు సంబంధించిన ప్రక్రియలను మరింత సులభతరం చేశాం" అని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

## 226 సీట్లతో గెలుపు మాదే

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 226కుపైగా సీట్లు గెలుస్తామని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ విశ్వాసాన్ని వెలిబుచ్చారు. టీఎంసీ కార్యకర్తలను నిరుత్సాహపర్చేందుకే బీజేపీ చెప్పిన ప్రకారం ఎగ్జిట్ పోల్స్ అంచనాలను టీవీ ఛానళ్లలో ప్రసారం చేశారని ఆమె ఆరోపించారు. బీజేపీ ఆఫీసు నుంచి అందిన సమాచారం ప్రకారమే టీవీ ఛానళ్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను ప్రసారం చేశాయని మమత మండిపడ్డారు. ఈ మేరకు ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియా వేదికగా ఆమె విడుదల చేశారు. బంగాల్‌లో బీజేపీకే గెలుపు అవకాశాలు ఎక్కువంటూ బుధవారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై దీదీ చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## కర్ణాటకలో ప్రస్తుతానికి సీఎం మార్పు లేదు

కర్ణాటక రాజకీయాల్లో గత కొంత కాలంగా కొనసాగుతున్న సీఎం మార్పు ఊహాగానాలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెరదించారు. కర్ణాటకలో ప్రస్తుతానికి ముఖ్యమంత్రి మార్పు ఏదీ లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని నాయకత్వ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆయన గురువారం స్పష్టం చేశారు. "ప్రస్తుతానికి సీఎం మార్పు అనే ప్రశ్నే లేదు. ఇప్పటికే ఒక ముఖ్యమంత్రి ఉన్నారు. ఒక వేళ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నేను కలిసి మార్పు దిశగా ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, దానికి కొంత సమయం పడుతుంది. అప్పటి వరకు వేచి చూడాలి."



నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటు, కర్ణాటకలోని రెండు అసెంబ్లీ స్థానాల ఉపఎన్నికల ఫలితాలు మే4న వెలువడనున్నాయి. ఈ ఫలితాల అనంతరం కర్ణాటకలో సీఎం మార్పు, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఖర్గే తాజా వ్యాఖ్యలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నేటి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్? మధ్య ఓ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం శివకుమార్?కు శివకుమార్?కు సీఎం పదవి ఇవ్వాలని ఆయన మద్దతుదారులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. అనుభవజ్ఞుడైన ఖర్గే కర్ణాటక ముఖ్యమంత్రి అయితే పార్టీలోని అందరూ స్వాగతిస్తారని కర్ణాకట హోంమంత్రి పరమేశ్వర బుధవారం వ్యాఖ్యానించారు. దీనిపై ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని మీరు (మీడియా), ఆయన (పరమేశ్వర), ప్రజలు అనుకోవచ్చు. కానీ నా తలరాత కంటే కూడా, నా సిద్ధాంతాలు, పార్టీకి నేను చేసిన సేవను బట్టి నా విషయంలో సోనియా గాంధీ నిర్ణయం తీసుకుంటారు" అని ఆయన తేల్చిచెప్పారు. 2025 నవంబర్ 20 నాటికి కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి రెండున్నర ఏళ్లు పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలోనే నాయకత్వ మార్పులు చర్చలు, ఊహాగానాలు ముదిరాయి. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో దాదాపు 40 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దిల్లీ టికెట్లు బుక్? చేసుకున్నారని కేంద్ర మంత్రి హెచ్?డీ కుమారస్వామి అన్నారు. ఈ వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ, 'నాకు ఆ విషయం తెలియదు. ఆ వివరాలు ఏమిటో ఆయననే అడగండి' అని పేర్కొన్నారు.

**కేరళ, తమిళనాడులో విజయం ఖాయం!**

బుధవారం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై కూడా ఖర్గే స్పందించారు. తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని కూటమి తిరిగి అధికారం దక్కించుకుంటుందని అన్నారు. అలాగే కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్? ఘనవిజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**అసోం, పుదుచ్చేరి పరిస్థితేంటి?**

కాగా, అసోం, పుదుచ్చేరిలో అధికార పక్షాన్ని గద్దె దించడం కాంగ్రెస్‌కు సవాలుతో కూడుకున్న విషయమని ఖర్గే అంగీకరించారు. "అసోం ఎగ్జిట్ పోల్స్ మాకు తక్కువ సీట్లు వస్తాయని చెబుతున్నాయి. కానీ అంచనాల కంటే మాకు ఎక్కువ సీట్లు వస్తాయనే నమ్మకం ఉంది. పుదుచ్చేరిలో కూడా బీజేపీ–ఎన్?ఆర్ కూటమితో మేము సమంగా పోరాడాం. అక్కడ గట్టి పోటీ నెలకొంది. మరి కొద్ది రోజులు వేచి చూడాలి" అని ఆయన అన్నారు.

**బంగాల్‌లో హోరాహోరీ**

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ మధ్య తీవ్ర పోటీ ఉందని ఖర్గే అభిప్రాయపడ్డారు. "మాకున్న సమాచారం ప్రకారం అక్కడ టీఎంసీ ఆధిక్యంలో ఉంది. అయితే కేంద్ర బలగాలను మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మమతా బెనర్జీకి బీజేపీ గట్టి సవాల్ విసిరేందుకు ప్రయత్నించింది" అని ఆరోపించారు. ఒక వేళ హంగ్? వస్తే టీఎంసీకి మద్దతు ఇస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా, "ఇప్పుడే ఏమీ చెప్పలేం. ఫలితాల తర్వాత నిర్ణయం తీసుకుంటాం" అని ఖర్గే పేర్కొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఎమ్మార్పీఎస్ యువత

## కూనవరంలో అత్యవసర నూతన కమిటీ సమావేశం

## బడుగు బలహీన వర్గాలకు చేయూత.. త్వరలో మండల స్థాయిలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తాం : యూత్ లీడర్ గుర్రం వినయ్



**కూనవరం ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మేజర్ పంచాయతీ పరిధిలోని కూనవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) అత్యవసర నూతన కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కూనవరం గ్రామ ఎమ్మార్పీఎస్ యువత పెద్ద ఎత్తున పాల్గొని సమాజ సేవ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మార్పీఎస్ కూనవరం గ్రామ యూత్ లీడర్ గుర్రం వినయ్ మాట్లాడుతూ, కూనవరం పంచాయతీలో ఎవరికైనా ఆపద వస్తే ఎమ్మార్పీఎస్ యువత ముందుండి మా వంతు సహాయ సహకారాలు అందిస్తుందని, సమాజంలో బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక నాయకుడు మందకృష్ణ మాదిగ ఆశయాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజలందరినీ ఒక కుటుంబంగా కలుపుకుని ముందుకు సాగుతామని యువత ప్రతిజ్ఞ చేసింది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై సేవా కార్య క్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. త్వరలోనే మండల స్థాయిలో ఉన్న ఎమ్మార్పీఎస్ యువతను సమన్వయం చేసుకుని కూనవరం మండలంలో భారీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిం చనున్నట్లు గుర్రం వినయ్ ప్రకటించారు. నాయకులను కలిసి యువత తరపున మరిన్ని సేవా కార్య క్రమాలు చేపట్టి సమా జానికి ఉపయోగపడేలా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మారపాక శ్రీను, మచ్చా రామ కృష్ణ, గద్దం నవీన్, గద్దల శ్రీకాంత్, గద్దల సాయి కృష్ణ, దుర్గా ప్రసాద్, మచ్చా శివ, తుంగ రాంబాబు, గుర్రం విజయ్ తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. చివరగా యువత సభ్యులు "జై ఎమ్మార్పీఎస్ -- జై మందకృష్ణ" నినాదాలతో సమా వేశాన్ని ముగించారు.

## పదో తరగతి ప్రతిభ



కనబరిచిన తిప్పలూరు తేజశ్రీ ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 30 చెన్నూరు మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన లక్ష్మి, రమణ కుమార్తె తిప్పలూరు తేజశ్రీ పదో తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచింది, 583/600 మార్కులు సాధించి ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, బంధు మిత్రులు తోటి విద్యార్థులను ప్రశంసలు అందుకుంది . తేజశ్రీ కడప నగరంలోని నారాయణ స్కూల్ నందు విద్యా అభ్యాసం చేసింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏ.పి.పి,కారం లక్ష్మీ!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి** ప్రతినిధి)కుంజవారిగూడెం అమరజీవి కామ్రేడ్ కుంజ భాస్కర్ రావు,రెండో కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వరుడును వధువును ఆశీర్వదించిన,వరరామచంద్రాపురం,మండలం ఎం.పి.పి,కారం లక్ష్మి,మరియు సిపిఎం పార్టీ బృందం.

# అజీమ్ బ్రిలియంట్ పాఠశాలలో మెరిసిన 10వ తరగతి ఆణిముత్యాలు





**చాగలమర్రి , ఏప్రిల్ 30( ప్రజజ్యోతి న్యూస్ );** 2026 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో చాగ లమర్రి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యుత్తమంగా 591/600 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచిన అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె .ఆనంద కుమారికి పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ బాష , ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అహమ్మద్ , ఉపా ధ్యాయులు అభినందనలు తెలియజేశారు. మండలంలో వరుసగా 16వ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాలగా అజీమ్ బ్రిలియంట్ పాఠశాల నిలిచింది. ప్రస్తుత విద్యా సంవ త్సరంలో పాల్గొన్న 22 మంది విద్యార్థులకు గాను 11 మందికి 500 పైగా మార్కులు సాధించి తమకు ఎవరూ సాటి లేరని మరోసారి నిరూపించారు.

## మే 4వ తేదీన న కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సు



**ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** ఎమ్మిగనూరు పట్టణంలో మే 4 వ తేదీన ఉదయం 10 గంటలకు రాజేశ్వరి హోటల్ ఫంక్షన్ హాల్ నందు దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సు ను నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం తెలిపారు. ఆయన గురువారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు మతం మారిన కులం ముద్ర పోవడం లేదని మతం మారే మత స్వేచ్ఛ దళితులకు లేకపోవడం విచారకరమన్నారు. గౌరవ సుప్రీంకోర్టు మార్చి 24న క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తలుగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి గారితో పాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, ఏఐసీసీ, దరసం, బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర,జిల్లా ప్రతినిధులు వక్తలుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సదస్సుకు దళిత క్రైస్తవులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సప్పోగు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం





**ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 30** చెన్నూరు మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలం గా మండల పరిపాలన చర్యలు ప్రారంభించినట్లు ఎంపీడీవో కిరణ్ మోహన్రావు తెలిపారు. ప్రజారోగ్యం పరిరక్షణ మరియు పరిశుభ్రమైన మండల నిర్మాణ లక్ష్యంగా హోటల్, టిఫిన్ సెంటర్లో, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, కిరాణా దుకాణాలు మరియు వ్యాపార సంస్థలు ఒకసారి వాడి పారేసే వాటర్ బాటిల్ లో ప్లాస్టిక్ ప్లేట్లు ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, కవర్లు మరియు వినియోగం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడం భూమి మరియు నీటి వనరు కలుషితము, పశువులు మరియు జీవ జాలం ప్రమాదంలో పడడం ప్రజా ఆరోగ్యం పై జీవమైన ప్రభావం ఉండి అనేక సమస్యలు తలెత్తడం జరు గుతుంది అన్నారు, అందువలన వ్యాపారులు మరియు ప్రజల పర్యావరణ రహిత ప్రత్యమాలైన స్టీల్ పాత్రలో, అరటి ఆకులు ,ఆకు ప్లేట్లు ,పేపర్ ప్లేట్లు. వస్తున్న మరియు క్యాట్ సంచులను వినియోగించాలని సూచించారు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను తయారు చేయడం, నిలువ ఉంచడం విక్రయించడం లేదా విని యోగించడం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉల్లంఘనకు పాల్పడిన, వ్యాపార సంస్థలపై భారీ జరిమానాలు లైసెన్సుల రద్దు, మరియు అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. మండలంలో ప్రతి గ్రామపంచాయతీ వ్యాపార వర్గాలు, యువత మహిళా సంఘాలు మరియు ప్రజలు ప్లాస్టిక్ రహిత చెన్నూరు నిర్మా ణంలో కావాలని కోరారు ప్రజల కూడా నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించి, ఎక్కడైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత అధికారికి గారు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈరోజు ప్లాస్టిక్ నో చెప్పండి,, రేపటి తరాలకు శుభ

## బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగు మే 3వ తేదీన 'చలో ఆకివీడు'ను విజయవంతం చేయండి



**ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా దళితుల హక్కుల సాధన కోసం మరియు ఆకవీడులోని సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మే 3వ తేదీ చలో ఆకివీడు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మిగనూరు పట్టణంలో ఈరోజు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిపి సామెలు కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు బోయ రవి కుమార్ లు పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా మూడు డిమాండ్ల సాధన కోసం ఈ పోరాటం జరుగుతుందని తెలిపారు. గొంతాలమ్మ దేవాలయ పునర్నిర్మాణం :- ఆకవీడు దళితవాడలో ఉన్న చారిత్రాత్మక గొంతాలమ్మ దేవాలయాన్ని తక్షణమే పునర్నిర్మాణం చేయాలి. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు:- దళితుల పట్ల వివక్షకు మూలంగా ఉన్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను రద్దు చేయాలి. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా:- దళిత క్రైస్తవులకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన ఎస్సీ రిజర్వేషన్ హక్కులను కల్పించాలి. దళితుల ఆత్మగౌరవం మరియు హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మే 3న ఆకవీడులో జరిగే ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మలిగే రామలింగయ్య , కర్నూలు జిల్లా నాయకులు బొగ్గుల అనుమన్న , ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప , ఇంచార్జి ఏ. ప్రశాంత్ , బాలు , రాజేష్ ,మంత్రాలయం నియోజకవర్గం బీఎస్పీ నాయకులు సుధా, ఈరప్ప , ఏసేపు , ఏలీయా, సిరాజ్ నాయుడు మరియూ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా ధర్మవరంలో. నగేష్ యాదవ్ మేనల్లుడు అల్లుడు



బ్రిలియంటెడ్ విద్యా మందిరం. స్టూడెంట్ లిఖిత్ యాదవ్ కు.546 మార్కులు సాధించిన ఘనతలిప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు సంజు నగర్ కు చెందిన ఎ. లిఖిత్ యాదవ్. పదవ తరగతి పరీక్షలతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి లిఖిత్ యాదవ్ 546 అత్యధిక మార్కులు సాధించిన ఘనత. తండ్రి నాగేంద్ర యాదవ్. తల్లి సుమలత కుమారుడు లిఖిత్ యాదవ్. పదో తరగతి ఉత్తీర్ణతలు అత్యధిక మార్కులతో ఘన విజయం సాధించిన ఘనత మన లిఖిత్ కుమార్ తల్లిదండ్రులకు ఎంతో పేరు ప్రక్రియతే తెచ్చారని తల్లిదండ్రులు ఎంతో ఆ తల్లిదండ్రులకు ఆనందం హద్దులే గాని సంబ రపడ్డారు. ఆనందంలో వాళ్ల మేనమామ నగేష్ యాదవ్ కు. పేరు సంపాదించి పెట్టాడని ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు

# మెడికల్ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఎఐవైఎఫ్


**నంద్యాల ఎప్రిల్ = 30ప్రజాజ్యోతి** ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు డిఎం అండ్ హెచ్ఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెడికల్ మాఫియాపై నిఘా ఉంచడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారుల అక్రమ మెడికల్ రవాణా, ఏజెన్సీలపై చర్యలు ఎప్పుడు జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గారికి డిఎంఎచ్ ఓవినతి పత్రం అందజేయడం జరిగింది. అనుమతులు లేని మెడికల్ షాపులను సీజ్ చేయాలిప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అక్రమ మెడికల్ బిల్లులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి జి నాగరాముడు మాట్లాడుతూ: జిల్లాలో ఇటీవలి కాలంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జనే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పెరుగుతున్న ఈ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి దోపిడీకి పాల్పడుతున్నాయి. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని, అవసరానికి మించిన బిల్లులు వేయడం, అవసరం లేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తున్నారు. ఇక మరోవైపు, జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనబెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు, లైసెన్స్ లేకుండా మెడికల్ షాపుల నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కాబట్టి తక్షణమే ఈ సమస్యలపై డిఎం అండ్ హెచ్ఓ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా మెడికల్ స్టోర్లు, ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో విచారణ చేపట్టి కేసులు నమోదు చేయాలి. ఈ విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి గారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి, తక్షణమే చర్యలు




తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య,ఎఐవైఎఫ్ వారిని కోరడం జరిగింది. ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల ప్రాథమిక బాధ్యత. కాబట్టి వెంటనే చర్యలు తీసుకుని ఈ అక్రమాలను అరికట్టాలని ఏఐవైఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మౌలాలి, నాగరాజు, శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం జెడ్పీ హైస్కూల్‌కు మంచి ఫలితాలు

**43 మందిలో 23 మంది ఉత్తీర్ణులు**



**కూనవరం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** గురువారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. ఈసారి పరీక్షలకు మొత్తం 43 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 23 మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల్లో ఎం. పావని శ్రీ సాయి 527/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. టి. షర్వాణి 510/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, ఎ. అభిషేక్ 487/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. వెంకట్రావు వెల్లడించారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ పథకం ప్రధాన కారణమని ఉత్తీర్ణులైన విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పది పరీక్ష ఫలితాలలో విజయ సాధన విజయభేరి




**కూనవరం ఏప్రిల్30 ( ప్రజాజ్యోతి)** 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని విజయ సాధన హైస్కూల్ నూరు శాతం ఉత్తీర్ణతతో విజయభేరి మోగించిందని, మండల టాపర్ గా విజయ సాధన విద్యార్థి చెలికాని హర్షిత్-562 నిలిచారని స్కూల్ కరస్పాండెంట్ డి.రజిని గురువారం నాడు తెలిపారు. ఇందులో పాఠశాల ప్రథమ స్థానం చెలికాని హర్షిత్ -562 , ద్వితీయ స్థానం చెలికాని ఆశ్రితవిద్య -545 మార్కులు సాధించారు. అలాగే మూడవ స్థానంలో ఎం.ఈశ్వర్-542 మార్కులు దక్కించుకున్నారు. అలాగే 500 పైగా మార్కులు 8మంది సాధించిన వారు ఉన్నారని ఆమె తెలిపారు. దీంతో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ డి.రజిని అభినందనలు తెలియజేశారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను అభినందించి ఆమె సత్కరించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం రమాదేవి మరియు స్కూల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతిలో 549 మార్కులు సాధించిన బండారు ఓబుళనాయుడు




**ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా కూడేరు మండలం మరుట్ల మూడో కాలనీ గ్రామానికి చెందిన బండారు ఓబుల్ నాయుడు పదవ తరగతి లో 549 మార్కులు ను సాధించాడు. బండారు ఎర్రి స్వామి బండారు సులోచన తమ కుమారుడు 10వ తరగతిలో మంచి మార్కులను సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు. అలాగే అనంతపురం కేశవరెడ్డి స్కూల్ యాజమాన్యం అందరూ కూడా బండారు ఓబుళ నాయుడు ను అభినందించారు.

## జడ్పీహెఎస్ పాఠశాల టాపర్ నిలసిన యస్ శాంతిబాయి



**బనగానపల్లె (అవుకు)ప్రజాజ్యోతి** కునుకుంట్ల గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులందరి విజయాలకు అభినందనలు, శుభాభినందనలు. 10వ తరగతిలో 520 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన ఎస్ శాంతిబాయి కి ప్రత్యేకమైన అభినందనలు.ఆ విద్యార్థిని అద్భుతమైన ప్రతిభకు గుర్తింపుగా,మా అమ్మగారైన కీ.శే శ్రీ గూడాల నాగలక్ష్మమ్మ. గారి పేరు మీ 5,000నగదు బహుమతిని అందజేయడం జరుగుతుంది. అందరూ నిరంతర విజయా లుసాధించాలని ఆకాంక్షిస్తున్నాను.. విజయానికి ప్రత్యేక కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలతో గూడాల మురలీధర్ రెడ్డి, గూడాల ప్రతాప్ రెడ్డి

## హొళగుంద జెడ్ పి హైస్కూల్ విద్యార్థుల ఘనత

**పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు**

**హొళగుంద, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి న్యూస్ -** పదవ తరగతి ఫలితాల్లో హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎం.ఈ.ఓ-2 కబీర్ సాబ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. షాలి సక్లయిన్ 582/600 మార్కులతో మండల టాపర్గా నిలిచారని అన్నారు. ద్వితీయ స్థానంలో ఆర్.కె. గంగాధర్ 576/600 మార్కులు.తృతీయ స్థానంలో టి.హెచ్. తరుణ మరియు వి. చైత్రిక - ఇద్దరూ 570 మార్కులతో సమానంగా నిలిచారని తెలిపారు.మొత్తం విద్యార్థులు 312 మంది పరీక్షకు హాజరుకాగా, 202 మంది ఉత్తీర్ణులయ్యారని అన్నారు. పాఠశాల మొత్తం మీద 64.74% ఉత్తీర్ణత నమోదయినట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.పాఠశాలలో 21 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించి తమ మేధస్సును చాటుకున్నారన్నారు.ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ కబీర్ సాబ్ గారు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. మెరుగైన ఫలితాలు సాధించడంలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంచి మార్కులు




సాధించిన విద్యార్థులను గ్రామస్తులు, విద్యావేత్తలు అభినందనలు తెలిపారు.

## 2014 వీధి విక్రయదారుల చట్టాన్ని అమలు చేయాలి

**గుర్తింపు కార్డులు ఇవ్వాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**

**మదనపల్లె ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** మొలకలచెరువులో 2014 వీధి విక్రయ దారుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వీధి విక్రయ దారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.గురువారం మొకలచెరువు టమోటా మార్కెట్ యార్డులో వీధి విక్రయ దారుల సమావేశం ప్రతాప్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఆహ్వానితులుగా హాజరైన సాంబశివ మాట్లాడుతూ మొలకల చెరువు లో వీధి విక్రయదారులు తోపుడు బండ్లపైన, ఫుట్పాత్లపై, రోడ్ల ప్రక్కన గంపల్లో పూలు, పండ్లు, కూరగాయలు, ఆహార పదార్థాలను, నిత్యావసర వస్తువులను ప్రజలకు, అందుబాటు ధరలకు విక్రయిస్తున్న వారికి 2014 వీధి విక్రయ దారుల చట్టాన్ని అమలు చేయాలని కోరారు అసంఘటితంగా వున్న వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, వ్యాపార లైసెన్సు అందించడంతో పాటు వారికి మౌళిక సదుపాయాలు అందించాలని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆజ్ఞాపించిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపరస్థుల ( జీవనోపాధి) రక్షణ, క్రమబద్ధీకరణ చట్టము




2014లో జారీచేయడం జరిగిందని తెలిపారు గుర్తింపు కార్డులు వున్న ప్రతి ఒక్కరికి "వెండింగ్ సర్టిఫికెట్" ఇవ్వాలని. వీధి వ్యాపారులకు రూ.15 వేల రుణం అనంతరం రూ.30 వేలు ,50 వేల రుణం మంజూరు చేయాలని కోరారు జనసంచారం వున్నచోట (బస్టాండు, రైల్వేస్టేషన్) "వెండింగ్ జోన్" ఏర్పాటు చేయాలని కోరారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 140వ మేడే జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అంజనప్ప,సహాయ కార్యదర్శి నిజాముద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపాల్,వీధి విక్రయ దారుల సంఘం నాయకులు ప్రతాప్, భాస్కర్,రెడ్డప్ప, కేశవులు,ఖాజా,బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థులు

**సత్తాచాటిన కుక్కునూరు జడ్పి హై స్కూల్.**



**కుక్కునూరు,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 30 :** కుకునూరు మండలం లో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. నూరు శాతం ఫలితాలతో కుక్కునూరు కస్తూర్బా పాఠశాల విద్యార్థులు దూసుకుపోయారు. కుకునూరు మండలంలో విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారు.మండలంలో ఉన్న ఏడు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరులో చదువుతున్న విద్యార్థిని అంబటి సాక్షి (584) మార్కులు సాధించి మండలం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.కస్తూర్బా గాంధీ పాఠశాల కుకునూరు లో చదువుతున్న పోచారపు జెర్ని (558) సాధించి మండల ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది.ప్రభుత్వ పాఠశాల చదువుతున్న 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలకు కైవసం చేసుకున్న విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు అలాగే 100 శాతం సాధించిన కేజీబీవీ కుకునూరు పాఠశాలకు మండల విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి,గిరి భగవాన్ దాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థులు

**సత్తాచాటిన కుక్కునూరు జడ్పి హై స్కూల్.**



**కుక్కునూరు,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 30 :** కుకునూరు మండలం లో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి.నూరు శాతం ఫలితాలతో కుక్కునూరు కస్తూర్బా పాఠశాల విద్యార్థులు దూసుకుపోయారు.కుకునూరు మండలంలో విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారు.మండలంలో ఉన్న ఏడు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరులో చదువుతున్న విద్యార్థిని అంబటి సాక్షి (584)మార్కులు సాధించి మండలం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.కస్తూర్బా గాంధీ పాఠశాల కుకునూరు లో చదువుతున్న పోచారపు జెర్షి (558) సాధించి మండల ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది.ప్రభుత్వ పాఠశాల చదువుతున్న 20 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలకు కైవసం చేసుకున్న విద్యార్థులకు,ప్రధానోపాధ్యాయులకు అలాగే 100 శాతం సాధించిన కేజీబీవీ కుకునూరు పాఠశాలకు మండల విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి,గిరి భగవాన్ దాస్ శుభాకాంక్షలు తెలిపారు.

## నీరు వృథా కాకుండా వార్డు ప్రజలకు అవగాహన కల్పించండి: మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** వేసవికాలం దృష్ట్యా నీరు వృథా కాకుండా వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని పబ్లిక్ హెల్త్ సిబ్బందికి గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని వార్డులలో పైప్ లైన్ల నిర్మిత ఆధారంగా ఎక్కువ తక్కువగా ప్రవహిస్తుంటాయని ఎక్కువగా ప్రవహించే పైప్లైన్లను వాడుకుంటున్న ప్రజలు నీటిని వృథా చేయకుండా పట్టుకొని ట్యాపులను బిగించాలని ఆమె సూచించారు. పబ్లిక్ హెల్ప్ వర్కర్ల మస్టర్లను పరిశీలించి తాముకు నిద్రించిన వార్డులలో కచ్చితంగా పనిచేయడంతో పాటు నీటి వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందని ఆమె తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలలో నీటి కొరత లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఏ ఈ లపై ఉందని ఆమె తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రజలకు సకాలంలో నీరు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పబ్లిక్ హెల్త్ వర్కర్లకు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఏఈ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# చికెన్ మటన్ వేస్ట్ పదార్థాలను డంపింగ్ యార్డ్ దగ్గర వేస్తే ఆందోళన పోరాటాలు చేపడతాం డివైఎఫ్ఐ

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో శివాలయం దగ్గర ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ దగ్గర చికెన్ మటన్ వేస్ట్ పదార్థాలను అక్కడ వేస్తే ఆందోళన పోరాటాలు చేపడతామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ లు డిమాండ్ చేశారు. గురువారం బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో ఉన్న మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... బద్వేల్ పట్టణంలోని శివాలయం దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ దగ్గర బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి చికెన్ మటన్ వేస్ట్ పదార్థాలను అక్కడ వేయడం వలన ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు ఆ వాసన తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు అలాగే అక్కడ వేస్ట్ పదార్థాలు వేయడం వలన కుక్కల బెడద తీవ్రంగా ఉందని కుక్కలు ఆ చుట్టుపక్కల ప్రజలపై మేకులు గొర్రెలు లాంటి జంతువులపై దాడులు చేస్తున్నాయనివారు ఆవేదన వ్యక్తం చేశారు శివాలయం దగ్గర నుండి ప్రజలు నిత్యం వాకింగ్ కు మహిళలు వృద్ధులు , ఉద్యోగస్తులు అందరూ వస్తూపోతూ ఉంటారని అక్కడ వేస్ట్ పదార్థాలు ఉండడం వలన ఆ దుర్వాసన పీల్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని దాంతోపాటు కుక్కలు మాపై దాడులు చేస్తూ కరుస్తున్నాయని వారు తెలిపారు



ఆ వేస్ట్ పదార్థాలు అక్కడ వేయడం వలన అవి కుళ్ళి పురుగులు పట్టి అనేక రోగాలు వస్తున్నాయని నిత్యం అక్కడ ప్రజలు తిరుగుతూ వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉంటున్నారని ఇలా ఉండడం వలన ప్రజలు రోగాలకు బలవుతున్నారని కావున మున్సిపాలిటీ అధికారులు స్పందించి చికెన్ మటన్ వేస్ట్ పదార్థాలను ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో వేయాలని కోరుచున్నాము అవసరమైతే చికెన్ మటన్ షాపుల యాజమాన్యంతో మాట్లాడి అక్కడ ఎవరన్నా వేస్తే వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి వెంకటేష్ బాల డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి





**ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**సులువాయిలో ఘనంగా వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ**

**హోళగుంద, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల పరి ధిలోని సులువాయి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ఆవి ష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి హాజరయ్యారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు కీలక రాయలసీమలో, ముఖ్యంగా జిల్లా పశ్చిమ ప్రాంతంలో వాల్మీకులు సామాజికంగా, విద్య మరియు ఆర్థికంగా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఎ వాల్మీకులను వెంటనే ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) జాబితాలోకి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సులతో పాటు, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడం వల్ల వారు రాజకీ యంగా, విద్యాపరంగా ఎంతో అభివృద్ధి సాధించారని, అదే తరహా అభివృద్ధి మన రాష్ట్రంలో కూడా జరగాలని ఆకాంక్షించారు. వాల్మీకులను ఎస్టీ జాబి తాలో చేర్చడంపై గతంలో ప్రధానమంత్రి మోడీ కూడా హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. వాల్మీకి సామాజిక వర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తాననీ వెల్లడించారు. వాల్మీకి మహర్షి ఆశీస్సులతో సమాజం అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాల్మీకి సంఘం నాయకులు, ఎస్టీ సాధన కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధుడికి న్యాయం చేసిన ఆర్డీవో గ్లోరియ కొడుకులకు పోషణ ఆదేశాలు

**సీనియర్ సిటిజన్ చట్టం కింద విచారణ... కొడుకులకు పోషణ భారం**

**నెలకు రూ.10వేలు చెల్లించాలని ఆదేశాలు... వృద్ధునికి పోలీస్ రక్షణ**

**వృద్ధుల నిర్లక్ష్యం సహించం... కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో గ్లోరియ హెచ్చరిక**

**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పిల్లల నిర్లక్ష్యానికి గురైన ఓ వృద్ధుడికి ఆర్డీవో గ్లోరియ చొరవతో న్యాయం దక్కింది. కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామానికి చెందిన 69 ఏళ్ల కాటూరి శివయ్య తన భార్య, అవివాహిత కుమార్తెతో కలిసి నివసిస్తూ ఉండగా, రెండో కుమారుడు దౌర్జన్యంగా ఇంటి నుంచి బయటకు పంపించడమే కాకుండా పోషణ కూడా ఇవ్వడంలేదని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వృద్ధుడు తల్లిదండ్రులు మరియు వృద్ధ పౌరుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007 (సీనియర్ సిటిజన్ యాక్ట్) కింద ఆర్డీవోను ఆశ్రయించగా, పలు దఫాలుగా విచారణ చేపట్టి చట్టపరమైన ఉత్తర్వులు జారీ చేశారు. ఆదేశాల ప్రకారం, ఇరువురు కుమారులు కలిసి తల్లిదండ్రుల పోషణ కోసం ప్రతి నెల రూ.10,000 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అర్జీదారుడు తన స్వగృహంలోనే నివసించేలా పోలీసు రక్షణ కల్పించాలని సంబంధిత డీఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, వృద్ధులను నిర్లక్ష్యం చేయడం ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. వృద్ధులు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వృద్ధుల సంక్షేమ చట్టాలను కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. న్యాయం లభించడంతో కాటూరి శివయ్య ఆర్డీవో గ్లోరియకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుభాని, కవిత పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాల్లో హోళగుంద మండల టాపర్‌గా షాలి.సక్లైన్ ప్రభంజనం....!

**హోళగుంద, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి న్యూస్ –** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో హోళగుంద మండలానికి చెందిన షాలి.సక్లైన్ అసాధారణ ప్రతిభను చాటాడు. 600 మార్కులకు గాను ఏకంగా 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. సక్లైన్ సాధించిన ఈ ఘనవిజయం పట్ల అతని తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు సక్లైన్‌ను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కష్టపడి చదివి మండల స్థాయిలోనే అత్యుత్తమ మార్కులు సాధించి, గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తెచ్చిన సక్లైన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.



## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన బి. మిథున్

**ఆలూరు నియోజకవర్గ టాపర్‌గా రికార్డు...!**




**హోళగుంద, ఏప్రిల్ 30,ప్రజా జ్యోతి న్యూస్ –** చింతకుంట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి బి. మిథున్ పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. 600 మార్కులకు గానూ 590 మార్కులు సాధించి, ఆలూరు నియోజకవర్గంలోనే టాపర్‌గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. మిథున్ సాధించిన ఈ అసాధారణ విజయానికి గానూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు కురిపించారు. మిథున్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షించారు

## పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విశిష్ట సేవలు అందించి, నేడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ కె. సత్యనారాయణ, ఇంద్రపాలెం ఎస్సై శ్రీ జి.వి.బి.వి. ప్రసాద్ మరియు కాకినాడ ఆర్మ్డ్ రిజర్వ్ ఏఆర్ ఎస్సై శ్రీ వి.జె. మోహన్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయా అధికారులను దుశ్శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి, వారి సుదీర్ఘ సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో వారు చూపిన నిబద్ధతను అభినందిస్తూ, వారి తదుపరి విశ్రాంత జీవనం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ శ్రీ కె.వి.వి. సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి, ఎస్పీ సీసీ శ్రీ కె. రాంబాబు, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ పి. సత్యమూర్తి, ఆర్.ఐలు శ్రీ ఎం. నరసింహమూర్తి, శ్రీ కె. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రెడ్జింగ్ యంత్రాలను ఉపయోగించి ఇసుకను తవ్వుతున్న బోటు సీజ్




**కొవ్వూరు/ తాళ్లపూడి, ఏప్రియల్ 30, ప్రజాజ్యోతి న్యూస్** అక్రమంగా డ్రెజ్జింగ్ పడవలను ఉపయోగించి ఇసుక తవ్వకాలు జరిపిస్తున్నారని పలు పత్రికలలో వచ్చిన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు ఆరికరేవుల ఇసుక ర్యాంపుపై బుధవారం రాత్రి ఆకస్మిక దాడులు చేపట్టారు. ఈ దాడులలో డ్రెజ్జింగ్ పడవ ద్వారా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు ఒకడ్రెజ్జింగ్ పడవని సీజ్ చేసికేసు నమోదు చేశారు .ఈ సందర్భంగా ఇరిగేషన్ (డి ఈ) కె. ఆనందబాబు మాట్లాడుతూ ఔరంగాబాద్ నుండి తాడిపూడి వరకు బోట్ మెన్ సొసైటీలలో డ్రెడ్జింగ్ పడవలను ఉపయోగించరాదని ఇసుక ర్యాంపు యాజమాన్యాలను హెచ్చరించడం జరిగిందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక తవ్వకాలుకొనసాగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీలలో ఇరిగేషన్ ఏ ఈ మణికంఠ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు



మైలవరం మండలం కర్మల వారిపల్లి క్రాస్ రోడ్డులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీలలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులపై చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, వాహన పత్రాలు సరిగా లేకపోవడం, అధిక వేగంతో నడపడం వంటి ఉల్లంఘనలను గుర్తించిన పోలీసులు సంబంధిత వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, భద్రతా నియమాలను పాటించాలని కోరారు. ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# పదవతరగతి ఫలితాలు లో ప్రతిభ కనబరిచిన యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ (సామాజిక సేవా కార్యకర్త) జయన్న కూతురు

గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న గత కొన్ని సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు.తన వంతు సహాయంగా అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మరియు కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూనే పిల్లలకు సమాజం పైన చైతన్యం కల్పిస్తున్నారు. అందులో భాగంగా తన కూతురు అనుష్క కూడా పదవతరగతి పరీక్షల్లో 542 మార్కులు సాధించి తండ్రి తగ్గ తనయ అని నిరూపించింది అని తెలిపారు. ఈ సందర్భంగా జయన్న మాట్లాడుతూ ఫలితాలు జీవితాన్ని నిర్ణయించవు అవి కేవలం ఒక దశను మాత్రమే సూచిస్తాయి.మీ విలువ మార్కులతో కొలవబడదు మీలో ప్రతిభ ఉంది, సామర్థ్యం ఉంది కొత్తగా మొదలు పెట్టే శక్తి ఉంది.మార్కులు కాదు మనుషులు ముఖ్యం, ర్యాంకు లు కాదు పిల్లలు ఆనందం ముఖ్యం ఫలితాలు కాదు ప్రాణాలు ముఖ్యం అని పిల్లలకు ప్రేమను, నమ్మకాన్ని తోడ్పాటును అందిద్దాం అని తెలిపారు




# పది ఫలితాల్లో స్వర్ణ భారతి హై స్కూల్ మార్కుల ప్రభంజనం





**తాళ్లపూడి, ఏప్రియల్ 30, ప్రజాజ్యోతి న్యూస్** గురువారం వెలువడిన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో కొవ్వూరు మండలం ధర్మవరం లో గల స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఫలితాల్లో మార్కుల ప్రభంజనం సృష్టించారు. 600 మార్కులు గాను పోలిశెట్టి వర్షాంజలి 596, బెల్లపుకొండ నైన వెంకట సత్య శ్రీ 593, కట్టా వీర వెంకట సత్యనారాయణ 588, వేము లీలావైష్ణవి 588, నామన జస్వంత్ వెంకట సాయి రామ్ 583, పోలిశెట్టి విజయ దుర్గ 581 మార్కులు సాధించగా పరీక్షకు హాజరైన 67 మంది విద్యార్థులలో 550 మార్కులు పైగా సాధించిన విద్యార్థులు 23 మంది కాగా 500 పైగా మార్కులు సాధించిన వారిలో 48 మంది విద్యార్థులుఉన్నారు .మండలంలో అత్యధిక మార్కులు సాధించిన స్థానంలో ఈ స్కూల్ నిలిచింది. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణరాజు, ప్రిన్సిపల్ పేరిచర్ల పద్మ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. చదువులో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఇంతటి ఘనవిజయనికి కారకులైన పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు

# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## ఎటపాక సీఐ కన్నపరాజు, మహిళ పీసీ సీఐ దుర్గాప్రసాద్

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

## వేధింపులు, మోసాలపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి




**కూనవరం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** మహిళలు తమకు ఉన్న చట్టపరమైన హక్కులపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే వేధింపుల నుంచి తమను తాము రక్షించుకోగలరని ఎటపాక సీఐ కన్నపరాజు తెలిపారు. గురువారం కూనవరం మండల కేంద్రం లోని ఉదయ భాస్కర్ కాలనీలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఎటపాక సీఐ కన్న పరాజు, మహిళ పోలీస్ స్టేషన్ సీఐ దుర్గాప్రసాద్, వి. ఆర్. పురం ఎస్సై ఎస్.కే. సాదిక్ హాజ రయ్యారు. ఈ సంద ర్భంగా సీఐ కన్నపరాజు మాట్లాడుతూ సమాజంలో పెరు గుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తు లకు ఓటీపీలు చెప్పకూడదని, ఆకర్షణీయమైన లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ చట్టాల ను వివరించారు. మహిళ పోలీస్ స్టేషన్ సీఐ దురాగ్రప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహ నదా రుడు ట్రాఫిక్ నిబంధ నలను తప్పనిసరిగా పాటి ంచాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్ప నిసరిగా ధరించాలని తెలిపారు. అతివేగం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.మహిళలు వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని, సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా నాగవంశ అడా కమిటీ ఏర్పాటు





**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో గురువారం నాడు శ్రీకాకుళం జిల్లా నాగవంశ అడా కమిటీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి ఉన్న నగర కమిటీని రద్దు చేసి జిల్లా అడా కమిటీ ఏర్పాటు చేశారు. తాత్కాలికంగా ఏర్పాటయిన ఈ కమిటీ సభ్యులను మే 17 వ తేదీన నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా రమణారావు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగవంశ సంక్షేమ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు.నాగవంశ జాతిని బీసీ డి నుండి బీసీ ఏ జాబితాలోకి మార్చడమే మన లక్ష్యం కావాలన్నారు. నాగవంశీయులకు చట్టసభల్లో అవకాశాలు , మెరుగైన విద్యావిధానం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అందరూ సమన్వయం తో ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, కంటుభుక్త రామానాయుడు ఎర్నింటి కృష్ణ , నల్లి రవి కిరణ్ బెవర రాము , కనకల సన్యాసి నాయుడు కాల ఈశ్వర రావు మొకర సోమినాయుడు అవనాపు శ్రీను కంటుభుక్త సూరిబాబు ,బుగత రమణ ,ముని శ్రీనివాస రావు ,నల్లి అప్పలనాయుడు , డొంక వెంకట రమణ ,.అల్లిక సూర్యనారాయణ (ఎం.ఎస్.ఆర్ ), కంటుభుక్త రవితీరాజు లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## రత్నం హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం.




**ముత్తుకూరు ,ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి)** తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని పిడతా పోలూరు రత్నం హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గురువారం విడుదలైన ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. అద్భుతమైన ఫలితాలను కళాశాల యాజమాన్యం తెలియజేసింది. ఈ సందర్భంగా ఎం గీతిక అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచి 590 మార్కులు సాధించారు. ఓంకారేష్ ( 588 మార్కులు) మోక్షిత్( 584 మార్కులు) పి మనస్విని( 583 మార్కులు) వెంకట మేఘన( 581 మార్కులు) అచ్చిబాబు (581 మార్కులు) మోహిత్ కాంత్( 581 మార్కులు) అత్యధికంగా సాధించారు. 570 మార్కులకు పైగా 14 మంది, 550 మార్కులకు పైన61మంది , 500 మార్కుల పైన 118మంది విద్యార్థిని ,విద్యార్థులు అధికంగా మార్కులు సాధించి నూటికి నూరు శాతం ఫలితాలు పొందినట్లు కళాశాల యాజమాన్యం తెలియజేసింది. డైరెక్టర్ కె వేణుగోపాల్, అకడమిక్ డీన్ డాక్టర్ ఎం శశికాంత్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉత్తమ ఫలితాలకు దోహద పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి మరియు విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ'లో దాగున్న క్రీడాస్ఫూర్తి, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కానిస్టేబుల్ నరేష్.

సొంత ఖర్చుతో షటిల్ నెట్, కాక్స్ కొనిచ్చి, క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన పోలీస్



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 30::** క్రీడలను ప్రోత్సహిస్తున్న పోలీస్, క్రీడాకారులకు చేయుత నిస్తున్న కానిస్టేబుల్. యువతీ యువకులు విద్య, క్రీడల పై దృష్టి సారించాలని సూచిస్తున్న క్రీడాస్ఫూర్తి కలిగిన పోలీస్. గోకవరం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న నరేష్ ని అందరు అభినందిస్తునారు. యువత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తిని కానిస్టేబుల్ నరేష్ గమనించి వారికి అవసరం అయిన సామాగ్రి కొనుగోలు చేసి ఇచ్చారు. తన సొంత ఖర్చుతో షటిల్ నెట్, బాక్స్ కాక్స్ కొనుగోలు చేసి యువతకు అందజేశారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడల్లో రాణించాలని, మంచి మార్గంలో పయనించాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలు ఆడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. డ్యూటీతో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమని కానిస్టేబుల్ నరేష్ ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకం అని పోలీస్ అధికారులు ప్రశంసించారు. షటిల్ లో సీనియర్ ప్లేయర్స్ వెంకట్రావు, రామకృష్ణ కానిస్టేబుల్ నరేష్ ని ప్రత్యేకంగా అభినందించారు.

## లిసత్య సాయి జిల్లా ధర్మవరంలో. నగేష్ యాదవ్ మేనల్లుడు అల్లుడు

**బ్రిలియంటెడ్ విద్యా మందిరం. స్టూడెంట్ లిఖిత్ యాదవ్ కు.546 మార్కులు సాధించిన ఘనతలి**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** సంజు నగర్ కు చెందిన ఎ. లిఖిత్ యాదవ్. పదవ తరగతి పరీక్షలతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి లిఖిత్ యాదవ్ 546 అత్యధిక మార్కులు సాధించిన ఘనత. తండ్రి నాగేంద్ర యాదవ్. తల్లి సుమలత కుమారుడు లిఖిత్ యాదవ్. పదో తరగతి ఉత్తీర్ణతలు అత్యధిక మార్కులతో ఘన విజయం సాధించిన ఘనత మన లిఖిత్ కుమార్ తల్లిదండ్రులకు ఎంతో పేరు ప్రక్రియతే తెచ్చారని తల్లిదండ్రులు ఎంతో ఆ తల్లిదండ్రులకు ఆనందం హద్దులే గాని సంబరపడ్డారు. ఆనందంలో వాళ్ల మేనమామ నగేష్ యాదవ్ కు. పేరు సంపాదించి పెట్టాడని ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్ వి ఐ ఎస్ విద్యార్థులు విజయ కేతనం




**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** గురువారం వేలు వాడిని 10వ తరగతి పరీక్షలు ఫలితాల్లో గుంతకల్లు పట్టణం లోని కొనకొండ్ల రోడ్డు లో గల శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు విజయ కేతనం సాధించారు. ఆర్.జి.గోపాజా -- 571/600, కావటి మనోహర్ కుమార్ -- 562/600, నైన్నా రాయ్ -- 551/600, రాచేపల్లి ధివిజ -- 532/600, జంగం జశ్వంత్ -- 524/600, మూడవత్ సంతోష్ నాయక్ -- 517/600 ఈ సంవత్సరం ఈ స్కూల్లో 24 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 98% ఉత్తీర్ణత సాధించారు. అందులో 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారు. హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు విద్యార్థు లను అభినందించారు. పాఠశాల ఫౌండర్ డా. ఆర్. మంజునాథ్, కరస్పాండెంట్ బి. ఓంకారప్ప, డైరెక్టర్ గురు రాజు, అభినందనలు తెలిపారు. హెచ్ఎం. మరియు సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన మాంటిస్సోరి

**తాళ్లపూడి, ఏప్రియల్ 30, ప్రజాజ్యోతి న్యూస్** 2025-2026 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని స్కూల్ కరస్పాండెంట్ వివి అనిష్ తెలిపారు .600 మార్కులకు గాను రాచపోతుల మేఘన 586, దేవిశెట్టి మధు 585, కత్తిరి సంజన 578, సాధించారని తెలిపారు. 22 మంది విద్యార్థులకు 550 మార్కులకు పైగా 45 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు పొందారని మాంటిస్సోరి స్కూల్ కరెస్పాండంట్ వి. వి అనీష్ ఆనందం వ్యక్తం చేశారు. పరీక్షలకు హాజరైన 70 మంది విద్యార్థుల్లో 69 మంది ఫస్టుక్లాస్ లో ఉత్తీర్ణులైనారని తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అద్భుత విజయానికి కృషిచేసిన పాఠశాల యాజ మాన్యాన్ని ఉపాధ్యా యులను విద్యార్థులు తల్లి దండ్రులు అభినందించారు





# పది ఫలితాల్లో ఆదిత్య విజయకేతనం

పది ఫలితాల్లో ప్రభంజనం...ఆదిత్య విజయ దుందుభి
తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ
విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపకులకు పలువురి అభినందనలు.




**ఎటపాక, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** గురువారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో తోటపల్లి గ్రామంలోని శ్రీ ఆదిత్య పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఉత్తమ ప్రతిభ కనపరచి విజయకేతనం ప్రదర్శించడంతో పాఠశాల యాజమాన్యం కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 17మంది విద్యార్థులు హాజరు కాగా 17 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి ఉత్తీర్ణత సాధించడం అందులో ఏడుగురు విద్యార్థులు 500 మార్కులు దాటి సాధించడం పాఠశాల ఉపాధ్యాయుల అంకిత భావ విద్యా బోధన పనితీరుకు నిదర్శన అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు శుభాకాంక్షలు అందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ముదిగొండ జస్వంత్ కు 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలవగా 549 మార్కులు సాధించి సాధించి. గొల్లపల్లి సాహిత్య రెండవ స్థానంలో నిలవడం, 524 మార్కులు సాధించి కె రోహన్ సాత్విక్ మూడో స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత ద్వారా పాఠశాల ఖ్యాతిని మరింత పెంచడం జరిగిందని ఆయన తెలియచేశారు. దీనికి ప్రధానకారణం పాఠశాల కరస్పాండెంట్ కడియాల వెంకట్ నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రిన్సిపల్ కడియాల వెంకట రాజ్యలక్ష్మి నిరంతర పర్యవేక్షణ అనుభవజ్ఞులైన అధ్యాపకుల అంకిత భావ పనితీరు వారి విద్య బోధన ద్వారా తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలు సాధించినట్టు తెలిపారు. ఇది మండలానికి, తోటపల్లి గ్రామానికే గర్వకారణమని, ప్రతి ఏటా అద్భుతమైన ఫలితాలు సాధిస్తుండటం అభినందనీమైన అంశం అని, అత్యంత క్రమశిక్షణ, పట్టుదల ద్వారా కష్టించి చదివి శ్రీ ఆదిత్య పాఠశాలకు మంచి ఫలితాలు సాధించి పెడుతూ పాఠశాల ఖ్యాతిని నలుమూలల చాటి చెపుతున్న విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు, యాజమాన్యంకు తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు మా లక్ష్యమని అందుకు ఏవిధమైన చర్యలు చేపట్టడానికి వెనకాడమని వెంకట్ అన్నారు. ఈ ఫలితాల్లో తలిదండ్రుల కీలక పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వారికి అర్ధమయ్యే రీతిలో బోధన చేపడతామన్నారు. అనంతరం తోటపల్లి, సీతాపురం, నందిగామ, నెల్లిపాక గ్రామాల్లో ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మల్లిక, ప్రసన్న , నాగేంద్రమ్మ , నమ్రత, శివాని, శ్రీనివాసరావు, జయంతి, శివాదేవి, వెంకటలక్ష్మి, మోహన్ రావు, విజయలక్ష్మి, అప్పారావు, శ్రీను, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మా తల్లి పి హెచ్ ఎస్ లో నీతిగా కట్టలు కట్టండి మేడం

**ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్**



**శ్రీనివాస్ నాయుడు:-** సత్యసాయి జిల్లా హిందూపురం మండలం దేవనహళ్లి పీహెచ్సీలో కట్లు టయానికి కట్టడం లేదు ఉదయం వచ్చి 12:3శీ పీఎం కే వెళ్ళిపోతున్నారు పట్టించుకోని హెల్త్ శాఖ అధికారులు కావున హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ యాదవ్ సత్యసాయి జిల్లా కలెక్టర్ మరియు డిఎంఎన్హెచ్వో మెడికల్ సూపర్డెంట్ డిసిహెచ్ఎస్ఓ వెంటనే స్పందించి కట్లు కట్టుకున్నందుకు వచ్చే రోగులకు న్యాయం చేయాలని స్థానికులు వాపోతున్నారు లేకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందర ధర్నా చేపడతామని తెలియజేశారు.

## ఎంగిడి వచ్చినా 'కీలక మ్యాచ్'కు దూరమే.. షాక్‌లో ఢిల్లీ క్యాపిటల్స్..!

పంతొమ్మిదో సీజన్‌లో అనూహ్యగా ఆస్పత్రి పాలైన లుంగి ఎంగిడి ఫిట్‌నెస్ సాధించాడు. ఫీల్డింగ్ చేస్తూ కిందపడి పల్లీ కొట్టిన ఎంగిడి తల గాయం నయమవ్వడంతో మళ్లీ ఆటకు సిద్ధమయ్యాడు. మ్యాచ్ కోసం ఈ సఫారీ పేసర్ ఢిల్లీ క్యాపిటల్స్ స్క్వాడ్‌లో చేరాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ వెల్లడించింది. 'ఎంగిడి వచ్చేశాడు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయం






మండల విద్యాశాఖ అధికారి.........
జెడ్ పి ఓ హెచ్ జి ఎస్ టాపర్ విద్యార్థిని ఆలియా
మాట్లాడుతున్న ఎంఈఓ న్యాయామతుల్లా

**చాగలమర్రి ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదోతరగతి ఫలితాలలో ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి న్యాయమతుల్లా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 693 మంది పరీక్షలకు హాజరు కాగా 570 మంది ఉత్తీర్ణత సాధించి 82.25% లో నిలిచారన్నారు. తెలుగు మీడియంలో 653 మంది ఉండగా 537 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. తెలుగు మీడియంలో 36 మంది హాజరు కాగా 29 మంది పాసయ్యారనీ తెలిపారు. ఉర్దూ మీడియంలో నలుగురు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. చాగలమర్రిలోని జిల్లా పరిషత్ ఓరియంటల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆలియా అనే విద్యార్థిని 585 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందన్నారు. చిన్నవంగలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లక్ష్మీదేవి అనే విద్యార్థిని 580 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో హుస్సేన్ అనే విద్యార్థి 568 మార్కులు సాధించి విజయం పొందారన్నారు. విద్యా బోధనలో సహకరిస్తూ ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయుల కృషి అమోఘమన్నారు.

## ప్రతిభ సాధించిన గ్రామీణ విద్యార్థినులు..

టాపర్ గా నిలిచిన కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు



**చాగలమర్రి , ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కుటుంబ పరిస్థితుల రీత్యా చదువు మానేసిన డ్రాప్ ఓట్ విద్యార్థినుల కోసం, బాలికల కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న గ్రామీణ విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని కేజీబీవీ ప్రత్యేక అధికారినీ స్వప్న కుమారి తెలిపారు. గురువారం పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి న విద్యార్థినుల వివరాలు తెలియజేశారు. పాఠశాలలో 40 మంది విద్యార్థినులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా 37 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. 92.2 శాతం పదవ తరగతి పాసయ్యారని ఇందులో గ్రామీణ విద్యార్థినులు సాధించిన విజయానికి ఉపాధ్యాయుల సహకారం ఉందన్నారు.

## తల్లి లేని లోటును మార్కులతో తీర్చిన అవినాష్



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి)** ఆరేళ్ల వయసులో రోడ్డు ప్రమాదంలో తల్లిని కోల్పోయిన ఆ బిడ్డ, నేడు పదో తరగతి ఫలితాల్లో తండ్రికి గర్వకారణంగా నిలిచాడు. బి.కోడూరు మండలం మేకవారిపల్లికి చెందిన పందిటి అవినాష్ పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 511 మార్కులు సాధించి సత్తా చాటాడు. బి.మఠంలోని మహాగురుకులం పాఠశాలలో ద్వితీయ స్థానంలో నిలిచి ఉపాధ్యాయుల మన్ననలు పొందాడు. అవినాష్‌కు ఆరేళ్ల వయసు ఉన్నప్పుడు తల్లి ఆదిలక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. అప్పటి నుంచి బద్వేల్‌లో ఎణఖీజ బ్యాంకు వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న తండ్రి ఓబులేసు ముగ్గురు పిల్లల బాధ్యతను మోస్తూ కష్టపడి చదివిస్తున్నారు. తల్లి లేని లోటును తెలియనివ్వకుండా పెంచిన తండ్రి శ్రమకు ప్రతిఫలంగా అవినాష్ మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. పెద్ద కొడుకు సాధించిన ఈ విజయంతో తండ్రి ఓబులేసు కళ్లలో ఆనందబాష్పాలు వచ్చాయి. ఫలితాలు వచ్చిన అనంతరం అవినాష్ కన్నీళ్లతో తన తల్లికి ఘన నివాళి అర్పించాడు. "అమ్మ ఉంటే ఎంతో సంతోషించేది" అంటూ భావోద్వేగానికి గురయ్యాడు. అవినాష్ సాధించిన విజయాన్ని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా.. మాజీ ఎమ్మెల్సీ గంగుల

ఘనంగా ఆహ్వానిస్తున్న వైసీపీ కార్యకర్తలు.......



**చాగలమర్రి , 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** వైసీపీ కార్యకర్తలకు వెన్నంటి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం చాగలమర్రిలోని కేజీఎన్ ఫంక్షన్ హాలులో జరుగుచున్న ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. జగనన్న పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలలో నూటికి నూరు శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. పార్టీ కొరకు కష్టపడిన కార్యకర్తలను తప్పక గుర్తిస్తామన్నారు. గంగుల వెంట వైసిపి రాష్ట్ర మైనారిటీ నాయకుడు షేక్ బాబులాల్, మాజీ సర్పంచ్ పత్తి నారాయణ, నగళ్ళపాడు రాముడు, అంకాల్ రెడ్డి, బాబు, సంజీవ రాయుడు, బోర్ వెల్ రమణ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిన్నింటి



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** రణస్థలం మండలం, రణస్థలం గ్రామంలో సన్నైనా సూర్యారావు , పైడితల్లి దంపతుల ఏకైకపుత్రిక ఐశ్వర్య ఎంగేజ్మెంట్ మహోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు , రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యారావు , పైడితల్లి దంపతులు భానోజీ నాయుడి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, కరిమజ్జి రమణ, కునిబిలి కనకరావు , పిన్నింటి శ్రీను, జె ఆర్. కె, శంకర్, ప్రేమ్, కేశవరావు, మణికంఠ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతిఫలితాలలో పాతపట్నం మోడల్ స్కూల్ ప్రభంజనం









**తేది. 30/04/2026.**

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :**-యం. నరేష్. పాతపట్నం స్థానిక పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల పాతపట్నం విద్యార్థులు ఈ రోజు విడుదల అయిన పదవ తరగతి ఫలితాలు లో అత్యుత్తమ ప్రతిభ చాటి 95% ఉత్తీర్ణత సాధించారు అని, అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు కు ప్రిన్సిపల్ రత్నకుమారి మిఠాయి తినిపించి, దుశ్శాలువ తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ రోజు విడుదలైన ఫలితాలలో అత్యధిక మార్కులతో 572 బసవల శృతి ప్రథమ స్థానం, కొత్తూరు యోగేశ్వరి 546మార్కులతో ద్వితీయ స్థానం రేష్మిత డాకువ 541 మార్కులతో తృతీయ స్థానం సాధించటం జరిగింది. 500 మార్కులు దాటి 20మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ఏడాది పది ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ రత్నకుమారి వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.. ఈ రోజు ఫలితాలలో సబ్జెక్ట్ వారిగా

తెలుగు100%
ఇంగ్లీషు 100%
హిందీ 100%
గణితం 100%
సైన్స్ 100%
సోషల్ స్టడీస్ 95%

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి... సీఐ ఎన్.వి రమణ





**అవగాహన కల్పిస్తున్న శక్తి టీం ఇన్చార్జి నగీనా, సీఐ ఎన్వి రమణ..**

**చాగలమర్రి , ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** కిషోర్ బాలికలు, పిల్లలు, పెద్దలు, మహిళలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు కలిగి ఉండాలని శక్తి టీం ఇంచార్జ్ నగీన, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వి రమణ తెలిపారు. గురువారం ముత్యాలపాడు గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మొబైల్ ఫోన్ నేర్చుకోవడం, సైబర్ క్రైమ్, ఫోటో మార్ఫింగ్ వంటి మరెన్నో మొబైల్ ద్వారా విద్యార్థులను పిల్లలను, మహిళలను పెడదారి పట్టించడం జరుగుతుందన్నారు. సెల్ఫోన్ వినియోగంలో లాభనష్టాలు, మొబైల్ ఫోన్ ప్రభావం ద్వారా పిల్లలను ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ కనపరచాలన్నారు. చిన్ననాటి నుండి మొబైల్ వినియోగం ద్వారా మెదడుకు ప్రభావం చూపుతుందని , మొబైల్ ను దూరంగా ఉంచాలన్నారు. అనవసరమైన యాప్ లను డౌన్లోడ్ చేసుకోకుండా, మొబైల్ ద్వారా వచ్చిన యాప్ లను ఆన్ చేయకుండా ఉండాలని తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్య క్రమంలో చాగలమర్రి ఎస్ఐ రాజారెడ్డి , అంగన్వాడి టీచర్లు హస్సనమ్మ, జ్యోతి, ఆశీర్వాదమ్మ, ఓబులమ్మ, మోక్షవతి, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన సాగుతున్న రాజోలి ప్రాజెక్టు పనులు





**మాట్లాడుతున్న డిజిపి డిఈ వెంకటరమణ**

**చాగలమర్రి , ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** రాజోలి, జలదరాశి, కుందూ నదుల అనుసంధానంతో రాజోలి ప్రాజెక్టు పనులు 2019 నుండి కొనసాగుతోంది. రాజోలు ప్రాజెక్టు ద్వారా రైతుకు సాగునీరు అందించేందుకు గతంలో ప్రభుత్వం పనులు ప్రారంభించడం జరిగింది. ప్రాజెక్టు పనులు చేసేందుకు ప్రభుత్వం టెండర్ ప్రకటించడం జరిగింది. మేఘ, ఆర్కే ఆర్ , రిత్విక్ జాయింట్ కాంట్రాక్టర్లకు టెండర్ ద్వారా అప్పగించడం జరిగింది. రాజోలి, జలదరాశి, కుందూ నదులను అనుసంధానం చేస్తూ 2019లో టెండర్లు పిలిచారు. ప్రాజెక్టు నిర్మాణ క్రమంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంగా 850 కోట్ల రూపాయలను ప్రభుత్వం ప్రతిపాదించారని సంబంధిత అధికారులచే ప్రణాళిక సిద్ధం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అంతేగాక కొన్ని గ్రామాలు కూడా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్నందున రైతులకు పరిహారం ఇచ్చేందుకు గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. చిన్నముడియం, పాలూరు, బలపన గూడూరు, నెమళ్లదిన్నె, గలిసే నూరు గ్రామాలకు ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కూడా ఒప్పుకుందనీ ఇందుకుగాను 250 కోట్లు కూడా పరిహారంగా ఇచ్చేందుకు అప్పటి ప్రభుత్వం సిద్ధం చేసింది. కానీ నత్త నడకన రాజోలి ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. టీజీపీ డి ఈ వెంకటరమణ వివరణ.. పెండింగ్ లో ఉన్న టెండర్లను రద్దు చేయకపోవడం పనులు కొనసాగకుండా యధావిధిగా ఉన్నాయని తెలుగు గంగ ప్రాజెక్టు డి ఈ వెంకటరమణ తెలిపారు.

# జిల్లాలో నేటి నుంచి ఇంటింటి జనగణన నమోదు కార్యక్రమం

## ఇంటింటా జనగణన నమోదులో సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం..

## తప్పులు లేకుండా ఇంటింటా జనగణ నమోదు ప్రక్రియ చేపట్టాలి..

## ప్రజలు ఇచ్చే వ్యక్తిగత సమాచారం సురక్షితంగా, గోప్యంగా ఉంటుంది..


**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నేటి నుంచి మే 30 వరకు ఇంటింటా జనగణన నమోదు కార్యక్రమం ప్రారం భమవుతుందని, క్షేత్రస్థాయిలో చేపట్టే జనగణన నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహి ంచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో ఇంటింటా జనగణన నమోదుపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసి స్టెంట్ కలెక్టర్ ప్రియతో కలిసి.. అన్ని మండలాల తహశీల్దార్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించారు. మే 01 నుంచి 30 వరకు నిర్వహి ంచనున్న ఇంటింటా జనగణన ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికా రులకు జిల్లా కలెక్టర్ హరేం ధిరప్రసాద్ దిశ నిర్దేశనం చేశారు.



# అంకిత భావసేవలే : సుజాత, సువర్ణరాజు, మోసేను

**సత్యనారాయణ దంపతులకు ఘన సత్కారం**

**సత్యనారాయణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలంటూ హితవు**



**పోదూరు, ( ప్రజాజ్యోతి ), - ఏప్రిల్ -30 :** ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా ప్రజలకు అందించే సేవలో అంకితభావం, నిబద్ధతతో చేసే ఉత్తమ సేవలే గుర్తింపును తీసుకువస్తాయని మాజీ సర్పంచులు రుద్రరాజు సుజాత, చెట్టిబత్తుల సువర్ణ రాజు, కుసుమే మోసేను అన్నారు. పోదూరు గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న గ్రంధి నాగేశ్వర వీర వెంకట సత్యనారాయణ గురువారం పదవీ విరమణ కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ దంపతులను టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, పోదూరు సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, మాజీ సర్పంచులు రుద్రరాజు సుజాత కుసుమే మోసేను, మాజీ ఉపసర్పంచి శీలబోయిన జయరామకృష్ణ, పెనుమదం నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, పెనుమదం గ్రామ పెద్దలు దేవరపు పెదబాబు, పోదూరు పంచాయతీ కార్యదర్శి ఎం. వెంకటలక్ష్మి, సిబ్బంది నారాయణమూర్తి తదితరులు సత్యనారాయణ దంపతులను సాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రుద్రరాజు రమేష్ రాజు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ పదవీ బాధ్యతలు చేపట్టడం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన మంచితనం, మాట తీరు అందరికీ ఆదర్శం అన్నారు. సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి పురుషోత్తం, మాజీ సర్పంచులు రుద్రరాజు సుజాత కుసుమే మోషేను, మాజీ ఉపసర్పంచి జయ రామ కృష్ణ, తదితరులు మాట్లాడుతూ సత్యనారాయణ కార్యాలయానికి వచ్చే వారికి సేవలందించడంలో నిరాడంబరత, నిబద్ధత, ఔన్నత్యం వంటి సుగుణాలతో కనపరచటం ఆయనకు ప్రత్యేకత. పదవి బాధ్యతలు చేపట్టిన ఆయన మిగిలిన శశి జీవితం కుటుంబ సభ్యులతో సంతోష ఆనందాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న సత్యనారాయణ మాట్లాడుతూ నా తోటి ఉద్యోగులు, సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధుల చేతుల మీదగా జరుగుతున్న ఈ ఘన సత్కారం నా జీవితంలో మరువలేని తీపి జ్ఞాపకం అన్నారు. పదవి బాధ్యతల్లో నాకు సహకరించిన ప్రజాప్రతినిధులు ఉద్యోగులు, సిబ్బంది అందరికీ పేరుపేరు చొప్పున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పోదూరు గ్రామం తో నాకున్న అనుబంధం మరువలేనని, సహకరించిన ప్రతి ఒక్కరిని నిత్యం మరణం చేసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరివేసు. చెరుకుబిడ్డ గ్రామాల రహదారుల నిర్మాణాలు నిలుపుదలపై గుమ్మ పంచాయతీ

**తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాడి నగేష్. మాజీ ఎం.పి.టీ.సీ స్వామి నాయుడు. ప్రజలు ఆగ్రహం.**



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 30. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణం కొరకుకూటమి ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులు కేటాయిస్తుంటే ఆశించిన స్థాయిలో పనులు జరగటం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం.గుమ్మ గ్రామ పంచాయతీ పరిధి గుమ్మ. మద్దిపాడు. కరకవలస పోర్లువలస. గ్రామాలకు రహదారు పనులు జరుగుతున్నాయి. అయితే కరివేసు గ్రామం నుండి చెరుకుబిడ్డ గ్రామం వరకు రహదారి పనులు జరగవలసి ఉండగా రహదారి నిర్మాణపు పనులు చేపట్టడం లేదని ఎందుచేత పనులు నిలిపివేశారని అనంతగిరి మండల ఇంజనీరింగ్ అధికారిగణేష్. కాంట్రాక్టర్ ని సంప్రదిస్తే తిరుగుబాటు ధోరణితో వ్యవహరిస్తూ ఇష్టం వచ్చినట్లు సమాధానాలు చెప్తున్నారు అని గుమ్మ గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాడి నగేష్.మాజీ ఎం.పీ.టీ.సీ సోమినాయుడు గురువారం నాడు స్థానిక విలేకరులను కలిసి వివరాలు చెప్తే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు గూర్చి ప్రశ్నిస్తే మీకు నచ్చినది చేసుకోండి నాకు నచ్చినట్లు నేను చేసుకో పోతా అని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి చెప్పడం ఆశ్చర్యకరమైన విషయమని అధికారి తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని నాయకులు అన్నారు. ఇంజనీరింగ్ అధికారి ఈ విధంగా సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసం అని అభివృద్ధిని అడ్డుకోవడమే తన ధ్యేయంగా భావించి విధులు నిర్వహిస్తున్నట్టు తెలుస్తుందని వారన్నారు రహదారి సమస్యపై అరకు ఇన్చార్జి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# పాతకోట గ్రామ రహదారి నిర్మాణం నిలుపుదలపై పాడేరు ప్రజావాణి కార్యక్రమంలో

**ఫిర్యాదు చేస్తాం. బి.జె.పి.ఉపాధ్యక్షుడు సి.హెచ్ సింహాద్రి వెల్లడి.**



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 30.** ప్రజా జ్యోతిన్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరిసీతా రామరాజు జిల్లా అనంతగిరి మండలం . అనంతగిరి గ్రామ పంచాయతీ పరిధి. పాతకోట రేగం మొదలగు తదితర గ్రామాల రహదారుల నిర్మాణాలునిలుపుదలపై శుక్రవారం రోజు పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్య క్రమంలో ఫిర్యాదు చేయడం జరుగు తుందని అనం తగిరి మండల బిజెపి పార్టీ ఉపా ధ్యక్షుడు సింహాద్రి తెలిపారు.

# మంత్రి నారా లోకేష్ తోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

**టిడిపి సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు మంత్రి నారా లోకేష్ తోనే సాధ్యమని బద్వేల్ తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ కొంకుల రాంబాబు స్పష్టం చేశారు. బుధవారం మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించడం రాష్ట్ర ప్రగతికి సోపానం అని ఆయన అన్నారు. విజయవాడలో జరిగిన ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొని మంత్రి లోకేష్ కు పుష్పగుచ్ఛం అందించి స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సరికొత్త చరిత్రకు మంత్రి లోకేష్ తో నాంది ప్రారంభమైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి రాజకీయ వారసుడిగా తనదైన శైలిలో రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు యువ గళం పాదయాత్రను కుప్పంలో ప్రారంభించి ఇచ్ఛాపురం వరకు 3132 కిలోమీటర్లు నడిచి ప్రజలను కలుసుకొని వారి కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి స్వయంకృషితో తనకంటూ ప్రత్యేక గుర్తింపును మంత్రి నారా లోకేష్ తెచ్చుకున్నారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలందరికీ చెంతకు చేరుతున్నాయని ముఖ్యంగా పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాలకు నిదర్శనమని ఐటి విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ గూగుల్ టీవీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చాలనే స్పష్టమైన విజన్తో మంత్రి నారా లోకేష్ ముందడుగు వేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మనోభావాలను గుర్తించి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయనను గౌరవించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారన్నారు.



## చారిత్రక కనిష్ఠస్థాయికి పడిపోయిన విలువ

**ముంబై :** దేశీయ కరెన్సీ విలువ మరింత కరిగిపోయింది. డాలర్‌తో పోలిస్తే మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయా నికి డాలర్‌తో పోలిస్తే కరెన్సీ విలువ 20 పైసలు కోల్పో యి ఆల్‌టైంకు కనిష్ఠ స్థాయి 94.88కి పడిపోయింది. ఇంధన ధరలు భగ్గుమనడంతో రూపాయితోపాటు ఇతర కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనయ్యాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. దీనికి తోడు దేశీయ ఈక్విటీ మార్కె ట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపో వడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోశాయి. బ్యారెల్ క్రూడాయిల్ ధర 115 డాలర్ల పైకి చేరుకోవడంతో దేశీయ దిగుమతుల భారం మరింత పెరగనున్నదని, అలాగే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా ఆందోళనను మరింత పెంచిందన్నా రు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అంతా ఆశాజనకంగా లేకపోవడంతో అమెరికా ఫెడరల్ రిజర్వు ఈసారి ద్రవ్యపరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలుండటం కూడా పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్‌ను నీరుగార్చిందని పేర్కొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఎస్ వి ఐ ఎస్ విద్యార్థులు విజయ కేతనం





**గుంతకల్లు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** గురువారం వేలు వాడిని 10వ తరగతి పరీక్షలు ఫలితాల్లో గుంతకల్లు పట్టణం లోని కొనకొండ్ల రోడ్డు లో గల శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు విజయ కేతనం సాధించారు. ఆర్.జి.గోపొజా -- 571/600, కావటి మనోహర్ కుమార్ -- 562/600, నైన్నా రాయ్ -- 551/600, రాచేపల్లి ధివిజ -- 532/600, జంగం జశ్వంత్ -- 524/600, మూడవత్ సంతోష్ నాయక్ -- 517/600 ఈ సంవత్సరం ఈ స్కూల్లో 24 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 98% ఉత్తీర్ణత సాధించారు. అందులో 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారు. హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు విద్యార్థు లను అభినందించారు. పాఠశాల ఫౌండర్ డా. ఆర్. మంజునాథ్, కరస్పాండెంట్ బి. ఓంకారప్ప, డైరెక్టర్ గురు రాజు, అభినందనలు తెలిపారు. హెచ్ఎం. మరియు సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలి: ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

**రూ.19,362 కోట్ల అభివృద్ధి పనులు -- రైల్వే, రహదారులు, పర్యాటక రంగంలో వేగం**

**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని పేదరిక నిర్మూలన కోసం అధికారులు చిత్తశుద్ధితో, సమన్వయంతో పని చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్థాయి సంఘ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి పర్యవేక్షణ, సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి పలు శాఖల పనితీరును సమీక్షించారు. డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్, డీఆర్డీఏ, వ్యవసాయ, ఉద్యానవన, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలు, స్కిల్ డెవలప్మెంట్ తదితర విభాగాల ద్వారా అమలవుతున్న పథకాలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. యువత విద్యావంతులై ఉద్యోగాలు పొందడం, ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం, పారిశ్రామికవేత్తలుగా ఎదగడం ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధికి పర్యాటక రంగాన్ని కీలకంగా అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి తలసరి ఆదాయం పెరగడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే బ్రిడ్జిలు, పర్యాటక అభివృద్ధి పనులకు కలిపి రూ.19,362 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రైల్వే అభివృద్ధి పనుల వివరాలు వెల్లడిస్తూ విజయవాడ--గూడూరు నాలుగో లైన్ నిర్మాణానికి రూ.3,000 కోట్ల నిధులు మంజూరయ్యాయని, తెనాలి--రేపల్లె రెండో లైన్‌కు రూ.600 కోట్లు కేటాయించినట్లు తెలి పారు. రేపల్లె--బాపట్ల (రూ.2,200 కోట్లు), నిజాం పట్నం --బాపట్ల (రూ.2,250 కోట్లు), బాపట్ల--సావల్యాపురం--మార్కాపురం (రూ.4,000 కోట్లు) కొత్త రైల్వే లైన్ల ప్రతిపాదనలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. జిల్లాలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, ఏతేరు, అప్పికట్ల, బాపట్లలో రెండు అండర్ బ్రిడ్జిలు మంజూరైనట్లు వెల్లడించారు. వీటికి భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గుంటూరు--నిజాంపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి రూ.1,500 కోట్లతో కేంద్ర అనుమతులు లభించాయని తెలిపారు. ఇప్పటికే ఉన్న జాతీయ రహదారి 216ను నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయడానికి రూ.2,500 కోట్ల ప్రతిపాదనలు డీపీఆర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. భట్టిప్రోలు బౌద్ధ స్తూప అభివృద్ధికి రూ.25 కోట్ల ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ట్రీట్మెంట్ ప్లాంట్లు మంజూరయ్యాయని, ఎంపీ ల్యాడ్స్ ద్వారా 42 పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉద్యాన పంటలు, పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని, బిందు సేద్యం పెంపు కోసం రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి మండలంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను బలోపేతం చేసి మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, కేంద్ర నిధులతో అమలవుతున్న పథకాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా వివరించారు. ఈ సమావేశంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాలు మినర్వా ప్రభంజనం









**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (ఏప్రిల్ 30)** విడుదల చేసిన ఫలితాలలో ప్రత్తిపాడు మండలంలో మినర్వా విద్యార్థులు మొదటి నాలుగు ర్యాంక్ లు కైవసం చేసుకోవడం జరిగింది. మండలం మొదటి ర్యాంక్ గొల్లవిల్లి దీప్తి(589),రెండవర్యాంక్ రాసంశెట్టి మహాలక్ష్మి (587),మూడవ ర్యాంక్ గండికోట శివాంచిక(582),నాలుగవ ర్యాంక్ చిన్నారి ఊహ సత్య శ్రీ (581),చైర్మన్ ముత్యాలమురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీహరి, వైసెప్రిన్సెపాల్ లక్ష్మణ్, ఇంటర్ ప్రిన్సిపాల్ జోషి, డిగ్రీ ప్రిన్సిపాల్ హరిబాబు పిల్లలను అభినందించారు.

## పదో తరగతి విజేతలకు యడవల్లి భాస్కర్ రావు అభినందనలు



**కూనవరం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** పదో తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ కూనవరం మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు అభినందనలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో అమలు చేసిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక ఫలితంగా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని పేర్కొన్నారు. గురువారం విడుదలైన ఫలితాల్లో కూనవరం మండలానికి చెందిన విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించడం గర్వకారణమని తెలిపారు. ఫస్ట్ క్లాస్ మార్కులతో విజయం సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు మండలానికి మంచి పేరు తెచ్చిన ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు ఆకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కూనవరం మండల కమిటీ తరఫున విద్యార్థులు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా లోలుగు కాంతారావు నియామకం

**- పార్టీ సేవలకు గుర్తింపుగా పార్టీ అధిష్టానం నిర్ణయం**

**- ప్రస్తుతం పొందూరు మండల జెడ్పీటీసీగా కొనసాగుతున్న కాంతారావు**

**- నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన మండల కేడర్ నాయకులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా లోలుగు కాంతారావు ను నియమిస్తూ వైసీపీ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం పొందూరు మండల జెడ్పీటీసీగా విధులు నిర్వహిస్తున్న కాంతారావును రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ సముచిత స్థానం కల్పించింది. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ , పార్టీ ఆశయాలను,సిద్ధాంతాలను ప్రజల్లోకి చేరవేయడంలో ,జెడ్పీటీసీ గా బాధ్యతలు నిర్వహించడంలో కాంతారావు విశేషంగా కృషి చేశారు.గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి నేడు అతనికి ఈ పదవి పొందేలా చేసింది. ఈ నేపథ్యంలో కాంతారావు నియామకంతో స్థానిక నాయకుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం మరింత దోహదపడుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తూ కాంతారావుకు శుభాకాంక్షలు వెల్లువ తెలిపారు. ఈ సందర్భంగా లోలుగు కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత కట్టుదిట్టంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ ఆశయాలను , సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయ పతాకం ఎగురవేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ,ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు.

## చాగలమర్రిలో మెరిసిన ఆణిముత్యం ..........



**చాగలమర్రి , ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** గురువారం పదవ తరగతి ఫలితాలు వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు బస్టాండ్ నందు శ్రీ రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రొద్దుటూరు వర్షితకి 587 మార్కులతో మండలంలో మూడో స్థానంలో ఉత్తీర్ణత సాధించింది. తలిదండ్రులు సాధారణ జీవనం కొనసాగిస్తున్నారు. మొన్న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కుమారుడు పి తేజస్విత్ సెకండియర్ నందు 987 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు.అలాంటి సాధారణమైన కుటుంబంలో ఇలాంటి ఆణిముత్యాలు ఉండటం గ్రామస్తులు సంతోషిస్తున్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్ తలిదండ్రుల నడవడికలో , పర్యవేక్షణలో వస్తుందని , తల్లిదండ్రుల దీవెనలు , ఉపాధ్యాయుల దీవెనలు ఉన్నాయని భావిస్తున్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న పిన్నింటి భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** రణస్థలం మండలం భావరాజు పాలెం తోట వారి వివాహ వేడుక లో స్థానిక శాసనసభ్యుల తనయుడు తేజ బాబు ,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జీవితం ప్రారంభించబోతున్న నూతన సురేష్ తేజస్విని లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ, పెద్ద చిన్నారావు , అప్పారావు , శ్యాము కోరాడ అప్పారావు , పెద్దలు, యువత పాల్గొన్నారు

# పౌరహక్కుల కోసం ఈతేరు గళం... గ్రామ సభలో సమస్యల వెల్లువ

**ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులపై అవగాహన -- అర్జీల స్వీకరణ, పరిష్కారానికి చర్యలు**

**బాపట్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎస్సీ, ఎస్టీ వర్గాలపై కుల వివక్ష, అణచివేత చర్యలను నిర్మూలించేందుకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజా దెబోరా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సభలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒకే చోట పాల్గొనడం వల్ల ప్రజలు తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బాబురావు మాట్లాడుతూ ఈతేరు గ్రామంలో గిరిజనుల మంచినీటి సమస్య, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇళ్ల స్థలాల కేటాయింపు, గృహ నిర్మాణం, అర్హులైన వారికి కొత్త పింఛన్లు, డంపింగ్ యార్డ్ కోసం స్థల సేకరణ వంటి పలు అంశాలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వీటికి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయ అధికారిణి శారద అధ్యక్షతన జరిగిన ఈ సభలో పౌరహక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు, స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపీడీవో పల్నాటి శ్రీరాములు, తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కూచిపూడి సాల్మన్ రాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి షణ్ముఖ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కాగిత నాగభూషణమ్మతో పాటు వివిధ శాఖల మండల స్థాయి




అధికారులు పాల్గొన్నారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను నమోదు చేసి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. పౌరహక్కుల దినోత్సవం ద్వారా గ్రామస్థాయిలో అవగాహన పెంపొందడంతో పాటు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.


## కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ అమ్మిరెడ్డినగరం



**దొర్నిపాడు ప్రజాజ్యోతి మార్చి 30 (టి అఖిల్ రిపోర్టర్)** దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డినగరం కేజీబీవీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారాని ప్రిన్సిపాల్ జయమణి తెలిపారు. ఈ సందర్భంగా చామంతి 572 మొదటి స్థానంలో నిలవగా. జోష్ణ (565). శ్రావణి (563).కావ్యశ్రీ (557). సుమాంజలి (551) విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారాని. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ జయమణి అభినదించారు

## గోకవరం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ జోరు

**టాప్-3లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే.** గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 30:: గోకవరం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన గోకవరం మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రభంజనం సృష్టించారు. మండల స్థాయిలో మొదటి స్థానాన్ని (600లో 582 మార్కులు) సాధించిన ఱ. రవికిరణ్ (గ్రామం భూపతిపాలెం) విశేష ప్రతిభ కనబరిచాడు. రెండవ స్థానాన్ని (600లో 581 మార్కులు)గ్రా. అక్షయ (గ్రామం గోకవరం) సాధించగా, మూడవ స్థానాన్ని (600లో 580 మార్కులు) దీ. లోకేష్ (ద్రోణ పాఠశాల, గోకవరం) పొందాడు. ఈ ఫలితాలలో గర్వించదగ్గ విషయం ఏమిటంటే, అగ్రస్థానాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిలవడం. ఇది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని సూచిస్తుంది. ఈ విజయాల వెనుక కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులు





మరియు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. “మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ” అనే సూత్రం మరోసారి సార్థకమైంది. ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక ఒక గురువు ప్రేరణగా ఉంటారని, అలాంటి గురువులను గౌరవించడం మనందరి బాధ్యత అని గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం కూడా ప్రశంసనీయంగా ఉండడం మరింత ఆనందదాయకం.

# ఎరుబోతు రమణారావు దాతృత్వం

**- నిరుపేద కుటుంబం వివాహ వేడుకకు ఆర్థిక చేయూత**
**- నిరుపేద కుటుంబం ఆర్థిక పరిస్థితిపై శ్రీకాకుళం సమావేశంలో వివరించిన రమణారావు**
**- మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన రాష్ట్ర నాగవంశ సభ్యులు**
**- రూ. 43,000 ఆర్థిక సహాయం అందజేత**





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నాగవంశ కులానికి చెందిన నిరుపేద కుటుంబ వివాహ వేడుకకు ఆర్థిక సహాయం అందజేసి చేయూత అందజేశారు. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండల కేంద్రం నాయుడు వీధికి చెందిన కనకల రామారావు , లక్ష్మి దంపతుల కుమారుడు హేమ సుందర్ వివాహ వేడుక నిమిత్తం ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితిని ఇటీవల శ్రీకాకుళం లో జరిగిన ఓ సమావేశంలో రమణారావు వివరించారు. ఈ మేరకు ఉత్తరాంధ్ర విజయవాడ కృష్ణలంక తో పాటు రాష్ట్ర నాగవంశ కుల పెద్దలు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. వీరిలో ఎరుబోతు రమణారావు ,కంటుభుక్త రామా నాయుడు , ఎర్నింటి కృష్ణ,కనకల సన్యాసి నాయుడు ,కంటుభుక్త రాజు ,సూర్యప్రకాష్ రావు ,బోని వెంకట రమణ కంటుభుక్త బాబు డొంక రమణ ,బుగత జయరాం ,బుగత రమణ , మద్దూ రామారావు ,పొడుగు వెంకట శ్యామ్ సుందర్ ,కంటుభుక్త సూరిబాబు పొడుగు శ్రీనివాస రావు బోని సూర్యప్రకాష్ రావు ,నల్లి రవికిరణ్ ,ముని శ్రీనివాస రావు ,మొకర ఆదిబాబు , మొకర సోమి నాయుడు బెవర రాము తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు గురువారం నాడు పొందూ రు పట్టణంలో హేమ సుందరావు కుటుంబానికి రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ రమ ణారావు డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మి తో పాటు ఉత్తరాంధ్ర విజయవాడ,రాష్ట్ర నాగవంశ బృందం చేతుల మీదుగా రూ. 43 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం నూతన జీవితాన్ని ప్రారంభించబోతున్న నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనకాపల్లి విజయలక్ష్మి, మొకర ఆదిబాబు కంటుభుక్త రామానాయుడు , ఎర్నింటి కృష్ణ , నల్లి రవికిరణ్



బెవర రాము కనకాల సన్యాసినాయుడు ,కాల ఈశ్వర రావు, మొకర సోమినాయుడు అవనాపు శ్రీను , కంటుభుక్త సూరిబాబు ,బుగత రమణ నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాసరావు, రాంబిల్లి నాగరాజు ,అనకాపల్లి రంగారావు ,పాత్రికేయులు రాయిపిల్లి రాం బాబు,బెవర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలోనే ప్రతిభ...శ్రీ భాస్కర విద్యానికేతన్ దుమ్మురేపింది

**మొదటి ఏడాదిలోనే డివిజన్ టాప్.. శ్రీ భాస్కర విద్యార్థుల ఘనత**
**వర్షిత పద్మశ్రీ డివిజన్ టాపర్.. ఇతరులూ మెరుగైన ఫలితాలు**
**విద్యార్థుల కృషికి ఉపాధ్యాయుల మార్గదర్శకం తోడైంది.**




**చింతూరు. ఏప్రిల్ 30:** ప్రజాజ్యోతి చింతూరు లొ శ్రీ పద్మావతి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ భాస్కర విద్యానికేతన్ పాఠశాల పదవ తరగతి ఫలితాలలో డివిజన్ స్థాయిలో అద్భుత విజయాన్ని సాధించింది. పాఠశాలలో పదవ తరగతి ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే విద్యార్థులు డివిజన్ స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. డివిజన్ టాపర్‌గా కోట్ల వర్షిత పద్మశ్రీ 567/600 మార్కులు సాధించి ప్రతిభ చాటగా, బత్తుల జోష్ణ శ్రీ 551/600, బత్తుల నవదీప్ 511/600 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఇదిలా ఉండగా, ఈ పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులవడం ప్రత్యేకతగా నిలిచింది. విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడమే కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను సాకారం చేస్తున్నారు. డివిజన్ వ్యాప్తంగా పాఠశాల పేరు మారుమ్రోగేలా విద్యార్థులను తీర్చిదిద్దిన డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

## నారాయణ ప్రభంజనం

**రాజమహేంద్రవరం దానవై పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 30::** ఈ రోజు అనగా 30-04-26 పదో తరగతి ఫలితాలు వెలువడిన సందర్భంగా నారాయణ జూ-స్కూల్ (దానవై పేట)అత్యధిక మార్కులతో విజయం దిసి లో దుసుకు వెళ్తుంది. 590 కి పైగా ముగ్గురు విద్యార్థులు ,580 కి పైగా ఐదు గురు విద్యార్థులు ,570 కి పైగా పది మంది విద్యార్థులు,550 కి పైగా పద్నాలుగు మంది విద్యార్థులు. 561% తో ఉభయ గోదావరి జిల్లా లో నారాయణ జూ-స్కూల్ ప్రభంజనం.విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు హర్షభావాన్ని వ్యక్తం చేసారు నారాయణ జశీ-స్కూల్ ప్రిన్సిపాల్ మోతిలాల్, కోర్డినేటర్ రేవంత్ ,డీన్ శ్రీనివాస్, డీజీమ్, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనాలు తెలిపారు.అడ్మిషన్లు జరుగుతున్నాయి. 8499980618,6305581782

## పళ్ళా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంజీఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాత పట్నం** రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన పళ్లా శ్రీనివాసరావు ని శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీ ఆర్ ఉత్తరాంధ్ర మరియు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రెండవసారి ఎన్నుకున్నందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేసిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికై నేడు ప్రమాణ స్వీకారం చేసిన గాజువాక శాసనసభ్యులు పళ్ళా శ్రీనివాసరావు ని ఈరోజు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ,అలాగే ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వెనుకబడిన బీసీ సామాజిక వర్గానికి చెందిన పళ్ళా శ్రీనివాస్ యాదవ్ ని రెండోసారి రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అదేవిధంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ని ఎమ్మెల్యే ఎంజీఆర్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.

## రేణుక ఏడాదిన్నరలో ముగ్గురిని మార్చింది..

**పైగా ప్రైవేట్ వీడియోలు.. కన్నీళ్లు పెట్టిస్తున్న భర్త లెటర్..**

**హైదరాబాద్ :** నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ.. ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుంది.. అంతేకాకుండా.. ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు అసలు ఏం కావాలి.. ప్రేమ నా లేక శృంగారమా..? “ అంటూ ఓ భర్త.. ఏకంగా 19 పేజీల సూసైడ్ నోట్ రాసి.. ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అరాచకాలకు మరో భర్త బలైపోయిన సంఘటన హైదరాబాద్ నగరంలో సంచలనంగా మారింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం ఆ లేఖలో ప్రస్తావించిన విషయాలు సంచలనంగా మారాయి.. ఏ అమ్మాయి కూడా అలా చేయవద్దంటూ సీతారాం తన వేదనను లేఖ రూపంలో పంచుకున్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాచుపల్లిలో నివాసం ఉండేవారు.. ఈ క్రమంలోనే.. భార్య వివాహేతర సంబంధాలు బయటపడటం, ఇన్‌స్టాలో వీడియోలు బయటపడటంతో ఫిబ్రవరిలో ట్యాంక్‌బండ్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే.. సీతారాం తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు వెలుగుచూశాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు. తన భార్య వివాహేతర సంబంధాలే తన చావుకు కారణం అంటూ సీతారాం లేఖలో ప్రస్తావించాడు.. 19 పేజీల్లో రేణుక వివాహేతర సంబంధాలపై పూర్తి విషయాలు రాశాడు.. రేణుక ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుందని.. ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం నడిపిందని తెలిపాడు. ఒకరితో ప్రైవేట్‌గా ఉన్న సమయంలో ఆ వీడియోలను రికార్డ్ చేసిందని తెలిపాడు..“ఒక అమ్మాయి ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేయడం ఏంటి? రమణ అనే వ్యక్తి ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.. అవి చూసి నేను ఎలా తట్టుకోవాలి? అవి చూశాకే తెలిసింది నా భార్య నిజస్వరూపం.. నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది”.. అంటూ సూసైడ్ లెటర్‌లో సీతారాం ఆవేదన వ్యక్తంచేశాడు..

# ఇతర రాష్ట్రాలకు పశువుల తరలింపు





**ఎంతో కాలంగా కొనసాగుతున్న దందా..పట్టించుకోని అధికారులు.... అక్రమార్కులు చేస్తున్న దందా...**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 30::** కోరుకొండ, గాడాల, జగ్గంపేట, పశువుల వ్యాపారం పేరుతో కొందరు మూగ జీవాలను గ్రామాల్లో ఒక చోట డంప్ చేసి భారీ లారీల్లో కేరళ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో గల కబేళాలకు తరలిస్తున్నారు.అంతేకాక మూగజీవాలను చింతూరు, పాడేరు, రంపచోడవరం, ప్రధాన ఏజెన్సీ ప్రాంతాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా కొందరు ఈ అక్రమ దందాను చేస్తున్నారని సమాచారం. అయితే ఈ దందా ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నా స్థానిక పోలీసులు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నాయకులు, అధికారుల అండదండలతోనే అక్రమార్కులు ఈ దందాను చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఎటపాక మండల పదో తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

**మండల టాపర్‌గా సోయం కళ్యాణి (569 మార్కులు)**
**ద్వితీయ స్థానంలో ఎం. జస్వంత్ (558 మార్కులు)**
**మండల ఉత్తీర్ణత 70.5 శాతం--బాలికలదే పైచేయి**

**ఎటపాక, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువారం విడుదల చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 85.25 శాతం ఉత్తీర్ణత నమోదై, గత ఏడాది 81.14 శాతంతో పోల్చితే మెరుగుదల కనిపించింది. ఎప్పటిలాగే ఈ ఫలితాల్లోనూ బాలికలు 87.90 శాతంతో పైచేయి సాధించగా, బాలురు 82.68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు గణనీయంగా మెరుగై 78.39 శాతానికి చేరుకున్నాయి.ఎటపాక మండల విద్యార్థులు ఈసారి తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలోని 10 పాఠశాలల నుంచి 302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 211 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో మండల సగటు ఉత్తీర్ణత శాతం 70.5గా నమోదైంది. ముఖ్యంగా బాలికలు 84 శాతం ఉత్తీర్ణత సాధించి, బాలుర (62 శాతం) కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేయడం విశేషం. మండల టాపర్‌గా గొల్లగూడెం జడ్పీహెచ్ఎస్‌కు చెందిన సోయం కళ్యాణి నిలిచింది. ఆమె 600 మార్కులకు గాను 569 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఈ విజయం సాధించడంతో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ద్వితీయ స్థానాన్ని తోటపల్లి శ్రీ ఆదిత్య హైస్కూల్‌కు చెందిన ఎం. జస్వంత్ 558 మార్కులతో దక్కించుకున్నారు.


సోయం కళ్యాణి -569 మండలం టాపర్

తోటపల్లి ఆదిత్య హైస్కూల్ ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేకతను చాటుకుంది. మండల ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్ విషయాల్లో కొంత వెనుకబాటు కనిపించింది. గణితంలో 53 మంది, సైన్స్‌లో 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారు.అయినప్పటికీ


ఎం.జస్వంత్ - 558 మండలం ద్వితీయ స్థానం

గొల్లగూడెం, పినపాక, ఎటపాక కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై మండల గౌరవాన్ని నిలబెట్టారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

### నూతన వధూవరులనుఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్= 30 ప్రజాజ్యోతి** బనగానపల్లి మండలం చెరువు పల్లె గ్రామం వైఎస్సార్సీపీ నాయకుడు రామలింగయ్య కుమార్తె వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డి

### కాకినాడ జిల్లా



**పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చెందుర్తి పెద్ద చెరువు గర్భాన్ని ఆక్రమించి చేపల చెరువులు తవ్వేందుకు ప్రయత్నిస్తున్న ఏడుగురిని తహసీల్దార్ రామ్ కుమార్ నోటీసులు జారీ చేశారు. స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహించగా, 8.42 ఎకరాల భూమిని ఆక్రమించినట్లు తేలింది. అనుమతులు లేకుండా చెరువులు తవ్వేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామ్ కుమార్ తెలిపారు.

## జర్నలిస్టులపై దాడులు ఆపాలి

**మండల విలేకరుల సంఘం ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 30** ఇటీవల కాలంలో జర్నలిస్టులపై చిత్తూరు జిల్లా వి కోట ఆంధ్ర జ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి, మన్యం జిల్లా పార్వతిపురం సాక్షి విలేఖరి నల్లి. కృష్ణారావు పై దాడులు జరగడం అన్యాయమని ఇది దారుణమైన విషయమని దోషులను కఠినంగా శిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకోవాలని చెన్నూరు జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు నల్ల రిబ్బన్లు ధరించి ర్యాలీగా వెళ్లి సీఐ ఎస్.కె చాంద్ బాషా వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విలేకరులకు రక్షణ కరువైందిని, ప్రత్యేక చట్టం తెచ్చి రక్షణ కల్పించి దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో విలేకరులు లగడి శివప్రసాద్, చీర్ల .చెన్నయ్య యాదవ్, లేవాకు వెంకటసుబ్బారెడ్డి, ఆర్ సి, కొండారెడ్డి,,



ఇట్టెం. మల్లికార్జున యాదవ్. హాజరత్, సురేష్ బాబు, అతిగారి గురు ప్రసాద్, నాణ్యం పల్లె గోపాలకృష్ణ, చందన్ కుమార్ పాల్గొన్నారు,

## పది ఫలితాల్లో గౌరీదేవిపేట పాఠశాల ప్రతిభ

**67 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటిన విద్యార్థులు**
**స్కూల్ టాపర్‌గా పిట్టల వినీల (గన్నవరం)**

**ఎటపాక, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** గురువారం విడుదలైన పదో తరగతి (2025-26 విద్యా సంవత్సరం) ఫలితాల్లో ఎటపాక మండలం, గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంతృప్తికరమైన ఫలితాలను సాధించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ, పట్టుదలతో చదివి పాఠశాల పేరును నిలబెట్టారు. ఈ ఫలితాల్లో గన్నవరం గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు, పోశమ్మల కుమార్తె పిట్టల వినీల 520 (600) మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అలాగే కంచి. కొండబాబు 468 (600) ద్వితీయ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకున్నాడు.పాఠశాల గణాంకాలను పరిశీలిస్తే, బాలుర కంటే బాలికలే అత్యుత్తమ ఫలితాలను నమోదు చేశారు. మొత్తం 21 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 14 మంది (67%) ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 75 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 62 శాతం ఫలితాలను దక్కించుకున్నారు. విద్యార్థులు హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో గణితం, సైన్స్ వంటి క్లిష్టమైన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, లోపాలను సరిదిద్దుకుని 100 శాతం ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తామని పాఠశాల వర్గాలు ఈ సందర్భంగా తెలిపాయి.


పి.వినీల - 520 పాఠశాల టాపర్


## విహాహా శుభాకార్యానికి హాజరైన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యకులు



ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :- అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలశీ మరుట్ల 1 వ కాలనీ గ్రామానికి చెందిన కట్లుచెక్కె పెద్ద వెంకటేష్ పుష్పలతా పెద్ద కుమారుడు కట్లుచ్చెక్కె హరికిశోర్ గురువారం ఉదయం అంగరంగ వైభావంగా జరిగింది.ఈ కార్యక్రమానికి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతీతీగా హాజరై నూతన వదు వరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమం లో కట్లు చెక్కె, వారి అల్ ఫ్యామిలీ మెంబర్స్ పాల్గొన్నారు.

## నెర్రెబోయిన వారివివాహా వేడుకలో!..

**నిండునూరేళ్లు సంతోషంగా ఉండాలని!..**
**శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు దంపతులు!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి** ప్రతినిధి)నిండునూరేళ్లు దాంపత్యజీవితం,శుఖసంతోషాలతో ఉండాలని శ్రీరామగిరి,దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,దంపతులుఆశీస్సులు అందించారు. గురువారం,వరరామచంద్రాపురం, మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వధువు నెర్రెబోయిన నిశిత,వివాహా వేడుకలో పాల్గొని ఆశీస్సులు అందించారు.ఈసందర్భంగా చైర్మన్ సుదర్శన్ రావు,మాట్లాడుతూ సంతోషంగా ఉండండి,అన్యోన్యంగా జీవించండి.ఆదర్శంగా ఉండాలని సూచించారు.సంసార నిత్యజీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొని అద్భుతమైన,ఆనందమైన జీవితాన్ని కలిసిపంచుకోవాలని కోరారు.అందమైన జీవితానికి ఉదాహారణ మీరే కావాలని ఆకాంక్షించారు.పరిస్థితులను అర్థంచేసుకోని కష్టాల్లో, సంతోషాల్లో,పాలుపంచుకొని కల్మషంలేని ప్రేమానురాగాలు పొందాలని సూచించారు.ఈఆశీస్సులు అందించిన వారిలో కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## మనమిత్ర వాట్సాప్ గవర్నన్స్ పై!..

**అవగాహన!..లిఎం.పి.డి.ఓ,(స్పెషల్ ఆఫీసర్) పి ఇమ్మానియల్!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్30( ప్రజాజ్యోతి ప్రతినిధి)** మన మిత్ర వాట్సఫ్ గవర్నర్ పై అవగాహన



కార్యక్రమం, ఎం. పి. డి. ఓ, స్పెషల్ ఆఫీసర్‌పి ఇమ్మానియల్, నిర్వహించారు. గురువారం, ఈసందర్భంగా రేఖపల్లి,వి.ఓ, లో కార్యక్రమం నిర్వహించారు.ఉమ్మడివరం, గ్రామంలో ఉపాధి కార్మికులకు అవగాహన కల్పించారు.ఈ ఏప్రిల్, మే,నెలలో తీవ్రమైనఎండలు ఉన్న రీత్యా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈఅవగాహన కార్యక్రమంలో సెక్రటరీలు, వి.ఓ.ఏ,లు,ఎఫ్.ఏ,లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం:

**ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**

కోహెడ : మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆఫ్ లైన్ నుండి ఆన్ లైన్ కి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు రావడం వల్ల మళ్ళీ ఆఫ్ లైన్ లో కొనుగోలు కేంద్రాలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీ రైతులకు మనం అండగా ఉన్నామని తెలియడానికి ఐదుగురు సభ్యులతో కమిటీ వేస్తున్నాం.గ్రామాల్లో తాగునీరు సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూసే బాధ్యత మనది అధికారులతో సమన్వయం చేయడానికి ఈ అంశం మీద ఐదుగురు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం.ప్రభుత్వం పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మంచి అత్యుత్తమ ఫలితాలు వచ్చాయి మనమంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాం.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి బడి బాట కార్యక్రమంలో భాగంగా అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెల చర్యలు తీసుకోవాలికోహెడ మండలంలో ప్రతి గ్రామంలో ఆర్వీఎం మెడికల్ కాలేజీ ద్వారా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నాం అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి.గ్రామాల్లో ప్రతి బూత్ లో బిఎల్ఏ నియమించాలి ఓట్ల సవరణ సర్ ద్వారా బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు.తొలగించే ఓట్లు జాగ్రత్తగా పరిశీలించారు దొంగ ఓట్లు వచ్చిన అధికారుల దృష్టికి తీసుకోవాలి.ఈ సమావేశంలో గ్రామాలు వేరు వేరుగా కూర్చొని సమావేశం ఎర్పాటు చేసుకొని గ్రామాల సమస్యలు,పెండింగ్ పనులు అంశాలు చెప్పడంతో పాటు ఐదు అంశాలపై ఐదుగురు సభ్యులతో కమిటీ ఇవ్వాలి.గ్రామాల్లో,మండలాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలిప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలి. ఈ సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సౌజన్య,మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్, కోహడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## దృశ్యం 3 తెలుగు వెర్షన్‌పై డైరెక్టర్ జీతూజోసెఫ్ గుడ్‌న్యూస్..!


మాలీవుడ్ నుంచి రిలీజై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన ప్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది దృశ్యం జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ ప్రాంచైజీ క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కగా.. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను సీట్లకు కట్టిపడేస్తుంది. ఇప్పుడు ఈ ప్రాంచైజీలోమరోసారి దృశ్యం 3 కూడా వస్తుందని తెలిసిందే. దృశ్యం ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. మలయాళంలో మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం 3 మే 21న గ్రాండ్‌గా విడుదల కానుంది. తెలుగులో వెంకటేశ్, మీనా కాంబోలో రావాల్సిన దృశ్యం 3 సినిమా వెంకీ బిజీ షెడ్యూల్స్ వల్ల తెరకెక్కించడం లేదని ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే వెంకీ దృశ్యం 3 కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశ మిగిలింది. వారి కోసం డైరెక్టర్ జీతూ జోసెఫ్ గుడ్‌న్యూస్ అందించాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో చిట్‌చాట్ సెషన్‌లో దృశ్యం 3 మలయాళ వెర్షన్‌తోపాటు మే 21నే తెలుగు, తమిళం, కన్నడ డబ్బింగ్ వెర్షన్లు కూడా విడుదలవుతాయని చెప్పాడు. మొత్తానికి తెలుగు రీమేక్ లేకున్నా డబ్‌డ్ వెర్షన్ వస్తుండటంతో కొంత రిలీఫ్ అవుతున్నారు మూవీ లవర్స్. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. అంటే ఒరిజినల్ (మలయాళం) వెర్షన్ రిలీజైన 6 నెలల తర్వాత హిందీలో రాబోతుందన్నమాట.




## ప్రముఖ నటి కూతురు.. ఫస్ట్ సినిమా పోస్టర్ విడుల

ప్రముఖ నటి వనితా విజయ్‌కుమార్ కూతురు జోవిక టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుంది. తాను నటిస్తున్న కొత్త సినిమా అగధ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. స్టార్ కిడ్‌గా గుర్తింపు ఉన్న జోవిక తమిళ్ బిగ్ బాస్ సీజన్- 7లో కనిపించిన విషయం తెలిసిందే.. తమిళ్‌లో గతేడాది మిసెస్ ఒ మిస్టర్ మూవీతో అలరించిన జోవిక ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. ప్రముఖ నిర్మాత--దర్శకుడు ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో రానున్న చిత్రం అగధ.. మిస్టికల్ డివైన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో హరిణి పాత్రలో జోవిక కనిపించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్ కామాక్షీ భాస్కర్ల ప్రధాన పాత్ర పోషించారు. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మించిన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో త్వరలో విడుదల కానుంది. ఈ మూవీలో మహాదేవి పాత్రలో నటించిన కామాక్షీ భాస్కర్ల లుక్‌ని కొద్దిరోజుల క్రితమే రివీల్ చేశారు. “దర్టీ హరి’ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న శ్రవణ్ రెడ్డికి ఎం.ఎస్. రాజు. మరోసారి ‘అగధ’లో సింహ పాత్ర చేసే అవకాశం ఇచ్చారు. కథలోని దైవిక, ఆధ్యాత్మిక అంశాల చుట్టూ ఉన్న రహస్యాన్ని ఛేదించే పాత్రను సింహ పోషించారు. 85 రోజుల షూటింగ్... విస్తృతమైన సెట్ వర్క్... దాదాపు 45 నిమిషాల వీఎఫ్ఎక్స్‌తో ‘అగధ’ ప్రేక్షకులకు ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది” అని చిత్రయూనిట్ పేర్కొంది.



## ఓటీటీలోకి శర్వానంద్ ‘బైకర్’.. స్ట్రీమింగ్ ఎప్పటి నుంచంటే?

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ నటించిన లేటెస్ట్ స్పోర్ట్స్ డ్రామా ‘బైకర్’ ఓటీటీలోకి రాబోతుంది. భారతదేశంలోనే మొట్టమొదటి మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం, థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఈ చిత్రం మే 1 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి రానుంది. ఇక హిందీలో ఈ సినిమాను ‘శర్వా’ అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో కనిపించారు. ఒక ప్రొఫెషనల్ బైక్ రేసర్ తన కెరీర్‌లో ఎదుర్కొనే సవాళ్లు, తండ్రి ఆశయాల కోసం అతను చేసే పోరాటాన్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారు. థియేటర్లలో మిశ్రమ స్పందన లభించినప్పటికీ, రేసింగ్ సీక్వెన్స్ మరియు టెక్నికల్ వాల్యూస్ పరంగా సినిమాకు మంచి ప్రశంసలు దక్కాయి.




## రితేష్ రాణా మార్క్ కామెడీ థ్రిల్లర్.. సత్య ‘జెట్లీ’ నుంచి కొత్త ట్రైలర్

మత్తు వదలరా పార్ట్ 1,2 చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కమెడియన్ సత్య హీరోగా, విలక్షణ దర్శకుడు రితేష్ రాణా తెరకెక్కించిన తాజా చిత్రం ‘జెట్లీ’. ఈ చిత్రం మే 01న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఆ ట్రైలర్ చూస్తుంటే కథను మొత్తం ట్రైలర్‌లోనే రివీల్ చేసినట్లు తెలుస్తుంది. సత్య తనదైన టైమింగ్ మరియు మేనరిజమ్స్‌తో పూర్తిస్థాయి హీరోగా మెప్పించబోతున్నాడు. మిస్ యూనివర్స్ ఇండియా 2024 రియా సింఘా ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, వెన్నెల కిషోర్, వైవా హర్ష మరియు అజయ్ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చెర్రీ నిర్మించిన ఈ చిత్రానికి కాలా భైరవ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. సెన్సార్ నుంచి ఇప్పటికే యు/ఎ సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, సమ్మర్ కానుకగా మే 1, 2026న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించడానికి సిద్ధమైంది. సత్య మార్క్ కామెడీ మరియు రితేష్ రాణా స్టైలిష్ టేకింగ్ కలగలిసిన ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## కందుల సులోచనగా అనుపమ.. కొత్త మూవీ పోస్టర్ విడుదల

శర్వానంద్ భోగి సినిమా నుంచి అనుపమ పరమేశ్వరన్ ఫస్ట్ లుక్ తాజాగా విడుదల చేశారు. 1960 నేపథ్యంలో సాగే ఈ కథకు అనుగుణంగా ఆమె లుక్ ఉంది. ఇప్పటికే శర్వానంద్ లుక్‌ను కూడా మేకర్స్ షేర్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ‘నారీ నారీ నడుమ మురారి’, బైకర్ చిత్రాలతో జోరు మీదు ఉన్న శర్వా.. హ్యాట్రిక్‌పై కన్నేశాడు. భోగి సినిమాతో తప్పకుండా హిట్ కొట్టాలని ఆయన ఉన్నారు. ఈ మూవీని దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్నారు. భోగి మూవీలో కందుల సులోచన రాణి పాత్రలో అనుపమ కనిపించనుందని తాజాగా మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్ అనుపమ తన సాధారణ ఇమేజ్‌కు భిన్నంగా ఉంది. బోల్డ్, డీగ్లామరైజ్ పాత్రలో కనిపించడంతో ఈ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. పోస్టర్‌తో పాటు చిత్ర యూనిట్ ఇలా ఒక క్యాప్షన్ కూడా చేర్చింది. “ప్రకృతి బిడ్డ... గంగా నిలయం... కందుల గర్వం... భోగికి ప్రాణం” అని అనుపమ గురించి వర్ణించారు. ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర ప్రాంతాలతో ముడిపడిన ఈ పీరియాడిక్ స్టోరీని పాన్ ఇండియా రేంజ్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో డింపుల్ హయాతి, రోహిత్ పాఠక్ కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. ‘భోగి’ చిత్రం ఆగష్టు 28, 2026న థియేటర్లలో విడుదల కానుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,